# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

RNI NO:TELTEL/2022/81794

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ  సంపుటి : 13  సంచిక : 262  ఆదివారం, ఫిబ్రవరి 08 2026,  పేజీలు - 8  వెల : 3/-







## భారత్ అమెరికాకు ఇది గుడ్ న్యూస్

## మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై మోదీ

**న్యూ ఢిల్లీ :** భారత్– అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఇది ఇరుదేశాలకు గుడ్‌న్యూస్ అని అన్నారు. ఈ ఒప్పందం భారత్–అమెరికా మధ్య, బలమైన భాగస్వామ్యం, పెరుగుతున్న విశ్వాసం, చైతన్యాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతానికి వ్యక్తిగతంగా కృషిచేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం భారతీయ రైతులు, పారిశ్రామికవేత్తలు, ఎంఎస్?ఎంఈలు, స్టార్టప్ ఆవిష్కర్తలు, మత్స్యకారులకు కొత్త అవకాశాలను సృష్టిస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. దీని వల్ల మేకిన్ ఇండియా సంకల్పాన్ని బలోపేతం చేస్తుందని వివరించారు. మహిళలు, యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తుందన్నారు. ఇరు దేశాల మధ్య పెట్టుబడులు, సాంకేతికతల భాగస్వామ్యం పెరుగుతుందని ప్రధాని వెల్లడించారు. సరఫరా గొలుసుల్ని బలోపేతం చేసి ప్రపంచ వృద్ధికి దోహదం చేస్తుందని రాసుకొచ్చారు. వికసిత్ భారత్ దిశగా ముందుకు సాగుతున్న ఈ తరుణంలో భవిష్యత్ ఆధారిత ప్రపంచ భాగస్వామ్యాన్ని నిర్మించేందుకు కట్టుబడి ఉన్నట్లు మోదీ పేర్కొన్నారు.మేకిన్ ఇండియాను మరింత బలోపేతంఈ ఒప్పందం



భారత్–అమెరికా మధ్య పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య భాగస్వామ్యాన్ని సాకారం చేస్తుందని విదేశాంగమంత్రి జైశంకర్ పోస్ట్‌చేశారు. మన ఎగుమతిదారులకు భారీ మార్కెట్ యాక్సెస్ కల్పించి అవకాశాలను సృష్టిస్తుందన్నారు. మేకిన్ ఇండియాను మరింత బలోపేతం చేసే కొత్త మార్గాలు తెరుచుకున్నాయని జైశంకర్ వివరించారు.

## గ్రూప్-1పై మళ్లీ సుప్రీంకోర్టుకు

## న్యాయపోరాటానికి నిరుద్యోగులు సిద్ధం

**హైదరాబాద్:** గ్రూప్–1 నియామకాలపై న్యాయ పోరాటానికి నిరుద్యోగులు సిద్ధమయ్యారు. మళ్లీ సుప్రీం కోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారు. గ్రూప్–1పై హైకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. సింగిల్‌బెంచ్ తీర్పును సస్పెండ్ చేయడంతో ఇప్పటికే ఉద్యోగాలు పొందిన వారికి ఊరట లభించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పుపై న్యాయ నిపుణులను సంప్రదించి వీలైనంత త్వరగా సుప్రీం కోర్టులో కేసు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు అన్ని స్థాయిల్లోనూ పోరాటంగ్రూప్–1పై అభ్యర్థులు, నిరుద్యోగ జేఏసీ నేతలు పోరాటం చేస్తున్నారు. ఇప్పటికే ఒకసారి జీవో–29పై సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఆ తర్వాత ఫైనల్‌కీపై ఉన్నత న్యాయస్థానం తలుపులు తట్టారు. ఫైనల్ కీలో అనేక తప్పులున్నాయని, తమ అభ్యంతరాలను టీజీపీఎస్సీ పట్టించు లేదని, తమకు న్యాయం చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## రాజకీయ దురుద్దేశంతో చేసిన ఆరోపణ

***- 1980లోనే ఓటరు జాబితాలోకి నా పేరు చేరలేదు***

**న్యూ ఢిల్లీ :** భారత పౌరసత్వాన్ని పొందడానికి మూడేళ్లు ముందే, కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ పేరును ఓటరు జాబితాలో చేర్చారనే అభియోగాన్ని సోనియా తరఫు న్యాయవాదులు ఖండించారు. 1980లోనే ఓటర్ల జాబితాలో సోనియా పేరును చేర్చారనే ఆరోపణ పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదని ఢిల్లీ సెషన్స్ కోర్టుకు వారు తెలిపారు. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు అడ్వకేట్, సెంట్రల్ ఢిల్లీ



కోర్ట్ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వికాస్ త్రిపాఠి సోనియాగాంధీపై ఈ ఆరోపణ చేశారు. ఈ మేరకు అభియోగంతో తొలుత 2025 సెప్టెంబరు 11న ఆయన ఢిల్లీలోని మెజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ ఫిర్యాదు పిటిషన్ వేశారు. అయితే కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టివేసింది.దీంతో ఆయన ఇదే అంశంపై ఢిల్లీలోని సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్‌ను దాఖలు చేశారు. తాజాగా శనివారం రోజు ఢిల్లీ సెషన్స్ కోర్టు దీనిపై వాదనలు ఆలకించింది. ఈ సందర్భంగా సోనియాగాంధీ తరఫున అడ్వకేట్లు తరణ్నుమ్ చీమా, కన్నికా సింగ్, ఆకాశ్ సింగ్‌లు కోర్టుకు అఫిడవిట్‌ను సమర్పించారు. సోనియా భారత పౌరసత్వాన్ని పొందడానికి మూడేళ్లు ముందే (1980లోనే), ఓటర్ల జాబితాలో ఆమె పేరును చేర్చారనే ఆరోపణ కేవలం రాజకీయ దురుద్దేశంతో చేసిందేనని వారు స్పష్టం చేశారు. అదొక నిరాధారమైన, పనికిమాలిన, చట్టాన్ని దుర్వినియోగం చేసే అభియోగమని సోనియా తరఫు న్యాయవాదులు కోర్టుకు చెప్పారు. 1968లో రాజీవ్ గాంధీతో సోనియాగాంధీకి పెళ్లి జరిగింది. 1983 ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం లభించింది.

## మోదీని చూసి ఓటేస్తే గల్లీ బీజేపీ నేతలు

## పనిచేయకపోతే ఆయన్ను అడగలేం కదా?

-గులాబీ బాస్ కేసీఆర్ రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి

- వికారాబాద్‌లో సీఎం పర్యటన
- గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే, మోదీని అడగలేమని వెల్లడి

**హైదరాబాద్ :** ఓట్లు కావాలి కానీ ప్రజా సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? రేవంత్ రెడ్డి నిలదీశారు. వికారాబాద్ జిల్లా పరిగిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. ప్రాణహిత–చేవేళ్ల ప్రాజెక్టు కోసం రూ.38 వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి పూనుకున్నారని అన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ నాయకుడని చెప్పుకునే కేసీఆర్, రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని, కేసీఆర్ మనోడు కాదని పరాయి వాడని పక్క రాష్ట్రం గురించే ఆలోచిస్తారని, ఏపీ మాజీ మంత్రి రోజా పెట్టిన చేపలు పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ చెప్పారని ఆరోపించారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కట్టేందుకు ప్రణాళికలు పూర్తి చేస్తాని, కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలేశ్వరం అయ్యిందని, కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయని ఎద్దేవా చేశారు. రూ.లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టి ప్రజాధనం వృథా చేశారని, గోదావరి జలాల ముసుగులో వేల కోట్లు కొల్లగొట్టి ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారని విమర్శించారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవేళ్లను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు.మోదీని చూసి ఓటేస్తే : అప్పులున్నా ఎన్నో సంక్షేమ పథకాలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పాలకులు చేసిన తప్పులను సరిచేస్తూ పాలన కొనసాగిస్తున్నామని, రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు చేశారు. మోదీని చూసి ఓటేస్తే, గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే, మోదీని అడగలేము కదా అని ప్రశ్నించారు.ఆ 2 పార్టీల మధ్య చీకటి ఒప్పందం : బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారని, కాంగ్రెస్‌తో పోరాడటం మా వల్ల కాదని, బీజేపీతో బీఆర్ఎస్ కలిసిపోయిందని, కాంగ్రె స్‌ను ఓడించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని విమర్శించారు. పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే



బీఆర్ఎస్, బీజేపీ ప్రయత్నిం చలేదని, ప్రధాని మోదీని చూసి ఓటేయాలని బీజేపీ నేతలు అడుగుతున్నారని, పెళ్లి పెద్దను చూసి పిల్లను ఇస్తే పిల్లగాడు పనికి రాకపోతే ఏం చేయాలని ఎద్దేవా బీఆర్ఎస్ నేతలు అడగకుండానే ఓటేసేవారని అన్నారు. సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, బీజేపీ నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదని హితవు పలికారు.

## బస్తర్‌లో భయం పోయింది

**- ప్రభుత్వ చర్యల వల్ల మావోయిస్టులు లొంగిపోతున్నారు: ముర్ము**


**ఛత్తీస్‌గఢ్ :** క్సలిజం వల్ల యువత, గిరిజనులు, దళితులు భారీగా నష్టపోయారని అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాత్మక చర్యల వల్ల బస్తర్‌లో భయం, అపనమ్మకం తొలగిపోయాయని తెలిపారు. అలాగే పెద్ద సంఖ్యలో నక్సలైట్లు లొంగిపోయారని పేర్కొన్నారు. అందరిలా సాధారణమైన జీవితం గడిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. శనివారం



ఛత్తీస్‌గఢ్ లోని జగదల్‌పుర్‌లో మూడు రోజుల బస్తర్ 'పండుమ్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఈ మేరకు మట్లాడారు."బస్తర్ సహజ సౌందర్యం, సాంస్కృతిక సంపద ఎల్లప్పుడూ ప్రజలను ఆకర్షించాయి. కానీ దురదృష్టవశాత్తు నక్సలిజం అనే ముప్పు కారణంగా ఈ ప్రాంతం ఎన్నో సంవత్సరాలుగా నష్టపోయింది. అత్యధికంగా యువత, గిరిజనులు, దళితులే నష్టపోయారు. మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాత్మక చర్యల వల్ల భయం, అనుమానాల వాతావరణం ముగిసింది. మావోయిస్టులతో సంబంధం ఉన్న చాలా మంది ఇప్పుడు హింసను విడిచిపెడుతున్నారు. నేడు, బస్తర్‌లో అభివృద్ధి జరుగుతోంది. సంవత్స రాలుగా మూసివేసిన పాఠశాలలు తిరిగి తెరుస్తున్నారు. దీంతో పిల్లలు చదువుకుంటు న్నారు. అలాగే రోడ్లు నిర్మిస్తున్నారు. ఆరోగ్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయి. హింసను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలోకి తిరిగి వచ్చిన వారిని నేను స్వాగతిస్తున్నా" అని ద్రౌపదీ ముర్ము తెలిపారు.గతంలో ఛత్తీస్‌గఢ్‌లో మావోయిజాన్ని స్వీకరించిన వారు ఇప్పుడు ఆయుధాలను వదులుకుని జనజీవన స్రవంతిలోకి తిరిగి వస్తున్నారని ద్రౌపద ముర్ము తెలిపారు. వారికి ప్రభుత్వం పునరావాసం కల్పిస్తోందని అన్నారు. అలాగే లొంగిపోయిన నక్సలైట్లకు వివిధ రకాల శిక్షణలు అందిస్తున్నామని తెలిపారు.

## కేంద్రంపై పిచ్చి ప్రేలాపనలు మానుకో

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. తమను విమర్శించే ముందు సీఎం రేవంత్ ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. శనివారం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ తనను కల్వకుంట్ల కిషన్ రావు అని విమర్శించారని.. తానెలా కల్వకుంట్ల కిషన్ రావు అవుతాను అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడాల్సిన అవసరం తనకు



ఎందుకుంటుందని నిలదీశారు.పిచ్చి ప్రేలాపనలు చేయొద్దు. పనికిరాని, పసలేని ఆరోపణలు చేయడం రేవంత్ రెడ్డికి బాగా అలవాటైందని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రేవంత్ చెత్త విమర్శలకు తాను చాలాసార్లు కౌంటరిచ్చానని అన్నారు. మళ్లీ మళ్లీ ఆయన పిచ్చి ప్రేలాపనలు చేయొద్దని.. ఈ విషయాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కేంద్రంపై అనవసరంగా మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి నాడు ఇందిరాగాంధీని గెలిపిస్తే.. ఆ జిల్లా ప్రజలకు, తెలంగాణకు ఆమె ఏం చేశారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.ప్రచారానికి పవన్ కల్యాణ్. పధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని కిషన్ రెడ్డి వివరించారు. తమ ఎంపీలకు మోదీ సమ ప్రాధాన్యం ఇస్తారని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత కేంద్రం తెలంగాణకు ఏం చేసిందో చెబుతామని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వచ్చే అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉందని కిషన్ రెడ్డి తెలిపారు.

## కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు

## మెడలో పుస్తెలతాడు ఎత్తుకెళ్లే బ్యాచ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 :** కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు.. మెడలో పుస్తెలతాడు ఎత్తుకెళ్లే బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు దండుపాళ్యం బ్యాచ్.. స్టువర్టుపురం దొంగలని ఎద్దేవా చేశారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ముందుగా కొయ్యగుట్టలో అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ నివాళులర్పించారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి



ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మోసాలను ఎండగట్టారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిందని.. వాటిలో ఒక్క హామీనైనా నెరవేర్చిందా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో తులం బంగారం లేదు.. స్కూటీలు లేవు.. ఆరు గ్యారెంటీలు లేవని విమర్శించారు. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదని అన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్ చెప్పిన నాలుగు వేల పెన్షన్ ఎవరికైనా వస్తుందా అని ప్రశ్నించారు. ఫ్రీ బస్సు పేరుతో రేవంత్ రెడ్డి మహిళలను మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మనిషి కాదు అని అన్నారు. మోదీ, రేవంత్ రెడ్డి ఇద్దరూ తోడు దొంగలని ఆరోపించారు. రేవంత్, ప్రధాని మోదీ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌నే గెలిపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని కేటీఆర్ అన్నారు. తామే బాన్సువాడను మున్సిపాలిటీ చేశామని గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బాన్సువాడ నియోజకవర్గంలో 10వేల కోట్లతో అభివృద్ధి జరిగిందని వివరించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి కేసీఆర్ ఏం అన్యాయం చేశాడని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వేసే ఎంగిలి మెతుకులకు పోచారం ఎగిరెగిరి పడ్డాడని విమర్శించారు. బాన్సువాడ ప్రజలు గులాబీ జెండా ఎగురాలని అనుకుంటున్నారని అన్నారు. పోచారం లాంటి దొంగలకు సద్దులు కట్టింది చాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు.

## హుస్నాబాద్ అభివృద్ధే లక్ష్యం



**సిద్దిపేట, ఫిబ్రవరి 7:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. శనివారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్.. 3, 4, 15, 16 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారాయన. ప్రచారంలో మంత్రి మాట్లాడుతూ.. తనను ఒకసారి ఎంపీగా ఎన్నుకుని పంపితే.. తెలంగాణ కోసం గొడవపడి ప్రత్యేక రాష్ట్రం తెచ్చిన వ్యక్తిగా ముఖ్యమంత్రి ప్రశంసిస్తున్నారని చెప్పారు. ఈ ఊరు ముఖం తెలి యని వ్యక్తి కూడా ఇక్కడకు వచ్చి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'నేను శాసనసభ్యుడిని.. నన్ను రారా, పోరా అంటున్నారు.. బిడ్డా! పొలిమేర కూడా దాటనివ్వను' అని పొన్నం హెచ్చరిం చారు.హుస్నాబాద్ అభివృద్ధిపై చర్చకు రావాలని ప్రత్యర్థులకు సవాల్ విసిరారు మంత్రి పొన్నం. సిద్దిపేట, వరంగల్‌ను మించి హుస్నాబాద్‌ను అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. పదేళ్ల క్రితం తమ హయాంలోనే శాతవాహన యూనివర్సిటీ వచ్చిందని.. మళ్లీ పదేళ్ల తర్వాత ఇప్పుడు ఇంజినీరింగ్, లా కాలేజీలు వచ్చాయని పేర్కొన్నారు. హుస్నాబాద్‌కు కరీంనగర్‌తో తల్లి పేగు సంబంధం ఉందని, దానిని బలవంతంగా సిద్దిపేటలో కలిపారని విమర్శించారు.ఆనాడు సీఎం.. పీసీసీ హోదాలో హుస్నాబాద్‌ను మళ్లీ కరీంనగర్‌లో కలుపుతామని చెప్పారని, ఆ బాధ్యత తనదేనని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తిచేసి హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని ప్రకటించారని, కుర్చీలు వేసుకుని ఆ నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పి ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. ఏడాది క్రితం హుస్నాబాద్‌కు వచ్చినవారు ఇప్పుడు చూస్తే 'ఇది మా హుస్నాబాదేనా' అనేలా మార్పు తెచ్చామని మంత్రి చెప్పారు. హుస్నాబాద్ అభివృద్ధి కావాలనుకునే వారు.. కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి అభ్యర్థులను గెలిపించాలని మంత్రి ప్రభాకర్ కోరారు.

## సదాశివపేట11వ వార్డు బిజెపి అభ్యర్థి ఓదెల రాజేశ్వరి మాణిక్ రావు వాడు ప్రజలకు అందంగా ఉండి అభివృద్ధి చేస్తాడు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో 11 వాళ్లు ఇంటింటి ప్రచారంలో అభ్యర్థ కమలం పువ్వు అభ్యర్థి ఓదెల రాజేశ్వరి మాణిక్ రావు జరుగునున్న ఎన్నికల్లో మరో అవకాశాన్ని కల్పించి నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే వాడు ప్రజలకు అండంగా ఉండి అభివృద్ధి చేస్తానని కమలం గుర్తు అభ్యర్థి ఓదెల రాజేశ్వరి మాణిక్ రావు ఇంటింటి ప్రచారంలో అన్నారు ఈ సందర్భంగా నా మాట్లాడుతూ కల్లబల్లి కాంగ్రెస్ టిఆర్ఎస్ మాటల గారాడికి మోసపోవద్దు వాడు అభివృద్ధి కోసం ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్సీ అంజిరెడ్డి సహాయక సహకారాలతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు

# సదాశివపేట పట్టణంలో మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగురవేయాలిప్రజలతో ఉండే పార్టీ బీజేపీనే ఎంపీ రఘు నందన్ రావు





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఎంపీ రఘు నందన్ రావ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 21 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులు బలంగా నిలబడ్డారని తెలిపారు. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పనిచేసే పార్టీ బీజేపీనేనని స్పష్టం చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం విశ్వగురువుగా ఎదుగుతోందని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత మోదీకేనని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మున్సిపాలిటీల అభివృద్ధికి భారీ నిధులు తీసుకొస్తామని సదాశివపేట అభివృద్ధికి రూ.100 కోట్లకు పైగా నిధులు రానున్నాయని తెలిపారు.కాంగ్రెస్బీఆర్ఎస్ పాలనపై తీవ్ర విమర్శలుకాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను మోసం చేశాయని ఓట్ల కోసం అబద్ధపు హామీలు ఇచ్చాయని ఎంపీ విమర్శించారు. పేదలకు ఇళ్లు ఇస్తామంటూ మాటలకే పరిమితమయ్యారని 830 సర్వే నంబర్‌లో ఇళ్లు కట్టడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. తీవ్రవాదులు దొంగలకు ఆశ్రయం కల్పించే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.2006లో సదాశివపేట ఎలా ఉందో 2026లో కూడా అలానే ఉందని, పట్టణ అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని తెలిపారు. కోమటి చెరువు పేరుతో వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు చేశారన్నా, ప్రజలకు ఉపయోగం లేకుండా పోయిందని అన్నారు.బీజేపీతోనే నిజమైన అభివృద్ధి బీజేపీ నాయకుడు ఓదెల మాణిక్ రావ్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఎక్కడా సమగ్ర అభివృద్ధి జరగలేదని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు తమ స్వార్థం కోసం మాత్రమే పనిచేశారని విమర్శించారు. బీజేపీ బీరు బిర్యానీ రాజకీయాలు చేయదని ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.జయశ్రీ ముత్తన్న శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టిందని, ఒక్క హామీ కూడా అమలు కాలేదని అన్నారు. మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరాలంటే ప్రజలు కమలం గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.అభివృద్ధికి కేంద్ర నిధులుఎంపీ రఘు నందన్ రావ్ మాట్లాడుతూ, మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ఇప్పటికే రూ.544 కోట్ల నిధులు తీసుకొస్తున్నామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో సదాశివపేట నుంచి 10,975 ఓట్లు వచ్చాయని, 15 వేల మందికి పైగా ప్రధానమంత్రి సహాయం అందిందని పేర్కొన్నారు.సదాశివపేటను ఓల్డ్ సిటీ'గా మార్చొద్దుఒక్క పార్క్, ఒక్క స్టేడియం సెంట్రల్ లైటింగ్ కూడా లేదని రోడ్లు పూర్తిగా అస్తవ్యస్తంగా ఉన్నాయని బీజేపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సదాశివపేటను ఓల్డ్ సిటీగా మార్చే కుట్రలు జరుగుతు న్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు ఓదెల బీజేపీ నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**వస్తవ తెలంగాణా డైలీ న్యూస్** కంటోన్మెంట్ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 20, 49, 52 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గంగారపు వెంకటేష్, జగన్ మోహన్ రావు, స్రవంతి కిషోర్ ల విజయాన్ని కాంక్షిస్తూ కార్పొరేషన్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి డివిజన్ లలో పాదయాత్ర, ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధులను ఆశీర్వదించి మంచి మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# సదాశివపేట పట్టణంలో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పటేల్ మరొకసారి గెలిపిస్తే 26 వార్డును సుశీ ధరంగా తీర్చిదిద్దుతాం





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సదాశివపేట పట్టణంలోని 26వ వార్డు ప్రజలకు మరొసారి ఆశీర్వదించి గెలిపిస్తే 26వ వార్డు సుందరంగా అభివృద్ధి చేస్తానని కారు గుర్తుకు ఓటు వేసి మాజీ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పటేల్ తెలిపారు ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు ఈ ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి అరుణ ఎడ్ల బజార్ వీరశైవ లింగం కుల బంధువులు మహిళలు పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ మాటలు గారడని నమ్మి మోసపోవద్దని ఆమె ప్రజలను కోరారు ఎమ్మెల్యే చింతల ప్రభాకర్ సహకారంతో వార్డు అభివృద్ధి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు పట్టణ ప్రజలు వాడు ప్రజలు పాల్గొన్నారు

## వేం నరేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసినా బైరీ శ్రీనివాస్ గౌడ్

**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**



మేడ్చల్ జిల్లా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని గ్రీన్ పీస్ ఎన్విరాన్‌మెంట్ ఒ వాటర్ హార్వెస్టింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి శ్రీనివాస్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సంబు ప్రభాకర్




**మేడ్చల్ వాస్తవ తెలంగాణ**మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని డబిల్ పూర్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం సీఎం నిర్వహించారు. డబిల్ పూర్ లోని 13వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి రాజ మల్లారెడ్డి కి మద్దతుగా బి ఆర్ టి యు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి మా అభ్యర్థులను గెలిపిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పరమేష్, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ వినోద్, బిఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల దయానంద్, ప్రవీణ్ రమేష్, సురేష్, శివారాజు, లింగేశ్వర్, భాను చందర్, అరుణ్, షీలా ఫోమ్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సిరాజుద్దీన్, శ్రీనాథ్, ప్రవీణ్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అతి త్వరలోనే విజయపురి కాలనీలో అభివృద్ధి పనులు

**- కాలనీలో విస్తృతంగా పర్యటించిన రజితపరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా ఉప్పల్ డివిజన్ విజయపురి కాలనీలో అతి త్వరలోనే అభివృద్ధి పనులను చేపట్టనున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.
కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అన్ని రకాల సమస్యలను అభివృద్ధి పనులను చేపడుతూ పరిష్కరించనున్నట్టుగా తెలిపారు.
కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి శనివారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డితో కలిసి విజయపురి కాలనీలో విస్తృతంగా పర్యటించారు.
ఈ సందర్భంగా కాలనీవాసులు డ్రైనేజీ, సీసీ రోడ్డు, మంచినీటి సమస్యల గురుంచి కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. అతి త్వరలోనే సీసీ రోడ్లు, మంచినీటి, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు అభివృద్ధి పనులను చేపట్టి సకాలంలో పనులు పూర్తి చేసేలా సంబంధిత అధికారులను ఆదేశించనున్నట్టుగా ఈ సందర్భంగా కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో డీఈ వెనీల్ గౌడ్,ఏఈ రాజ్ కుమార్, విజయపురి కాలనీ అధ్యక్షులు లింగారెడ్డి, దేవి రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ శ్రీపతి నరేందర్ రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి,తుమ్మల రాజేందర్ రెడ్డి,జంగా రెడ్డి,వెంకటేష్, ఎం శ్రీనివాస్ రెడ్డి ,ఎస్ మాధవరెడ్డి, కే మల్లారెడ్డి, రాణి,యమునా, అమృత, సుబ్బమ్మ, మస్తాన్ రెడ్డి, వెంకట్ రెడ్డి,బిక్షం రెడ్డి, సుదర్శన్, జి వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బిక్షపతి,పి శ్రీనివాస్ రెడ్డి ,జంగారెడ్డి తుమ్మల రాజేందర్ రెడ్డి, కే శ్రీనివాస్, అల్లా బాషా నాగూర్ భాష, జాంగిర్,, సోమిరెడ్డి ,ఎన్ రాజేందర్, సల్ల ప్రభాకర్ రెడ్డి , బొమ్మజి రత్నం, లెక్కల అంజిరెడ్డి ,బెన్నీ భీమ్ సేన్, బడుగుల ఉపేందర్ యాదవ్, సుబ్బారెడ్డి, నాగు నాయక్, మోహన్ నాయక్ ,అన్వర్ పాషా ,కంచం మీద శ్రీనివాస్ ,సురేష్ యాదవ్, , చింతకింద శ్రీనివాస్, మల్లికార్జున్, పాల్గొన్నారు.

# జవహర్ నాగర్ పి ఎస్ పరిధిలో యువతి మిస్సింగ్ కేసు నమోదు

**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం జవహర్ నాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో యువతి మిస్సింగ్ ఫిర్యాదు అందింది. దీనిలో ఫిర్యాదుదారు వివరాలు ఇలా ఉన్నాయి.శ్రీమతి పొనగంటి స్వరూప, 07.02.2026న మధ్యాహ్నం 1:00 గంటలకు తన కుమార్తె 20 సంవత్సరాల వయస్సు గల డిగ్రీ 1వ సంవత్సరం చదువుతున్న కం. పొనగంటి సోనీ ఫిర్యాదుదారుడి మొబైల్ ఫోన్ తీసుకొని ఇంటి నుండి వెళ్లిపోయి తిరిగి రాలేదని పేర్కొన్నారు. తెలిసిన ప్రదేశాలన్నింటినీ వెతికినా ఆమె ఆచూకీ తెలియలేదు. తన కుమార్తె గతంలో గుర్తు తెలియని వ్యక్తితో ఫోన్‌లో సంప్రదించిందని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. అందువల్ల, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె అభ్యర్థించారు. ఫిర్యాదుదారు వివరాలు ఇలా ఉన్నాయి:



శ్రీమతి పొనగంటి స్వరూప, జానకి రాములు, వయస్సు: 37 సంవత్సరాలు, ఓసీ: కార్మికుడు, కులం: మాదిగ, నివాసం: గిరిప్రసాద్ నగర్, డెంటల్ కాలేజీ ఎదురుగా, కాప్రా (మధ్యప్రదేశ్), మేడ్చల్ (డి), సెల్: 7036052996. తప్పిపోయిన యువతి వివరాలు ఇలా ఉన్నాయి:. పొనగంటి సోనీ, తండ్రి లేట్ రాములు, వయస్సు: 20 సంవత్సరాలు, వృత్తి: విద్యార్థి, కులం: మాదిగ, నివాసం: గిరిప్రసాద్ నగర్, డెంటల్ కాలేజ్ ఎదురుగా, కాప్రా (మం), మేడ్చల్ (డి), సెల్: 9121863706, రంగు: ఫెయిర్, లాన్ ఒ క్లాత్స్: ఇంగ్లీష్, లాన్ ఒ క్లాత్స్: తెలుగు మాట్లాడగలదు,. అని ఫిర్యాదు నమోదు కాబడింది అని జవహర్ నాగర్ పోలీస్ స్టేషన్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# రోజురోజుకు మాయమవుతున్న గుట్టలు

**- పట్టించుకోని మైనింగ్ రెవెన్యూ అధికారులు**







**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ ఫిబ్రవరి 7** చౌటకూర్ మండల పరిధిలోని తాడు దాన్ పల్లి సుల్తాన్పూర్ శివారులో కొందరు అక్రమార్కులు పకృతి సంపదను కొల్లగొడుతున్నారు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం దందా వెంచర్లల్లోకి కొనసాగిస్తూ గుట్టలను మాయం చేస్తున్నారు వీరి ధన దాహానికి గుట్టలు మాయమై మైదానాలుగా మారుతున్నాయి రాత్రివేళ ప్రభుత్వ భూముల్లో తవ్వకాలు చేపడుతూ మొరం దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా మార్చుకుంటున్నారు కొన్ని నెలల నుంచి అక్రమార్కులు మొరం తరలించే ప్రక్రియ అర్ధరాత్రి వేళ మాత్రమే తవ్వకాలు చేపడుతున్నారు తెల్లవారుజాము 5 గంటల వరకు జెసిబి సహాయంతో టిప్పర్లల్లో మొరం జోరుగా రవాణా చేస్తున్నారని శని ఆదివారాల్లో సెలవు కావడంతో అధికారులు రానందున ఎక్కువ మొత్తంలో మొరం తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు మైనింగ్ రెవెన్యూ పోలీస్ శాఖల అధికారులను మచ్చిక చేసుకొని అడ్డు అదుపు లేకుండా మొరం దందా చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి 16వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి సద్ది సుదర్శన్ రెడ్డి

**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్**




అభివృద్ధి కావాలంటే కౌన్సిలర్ అభ్యర్థి సద్ది సుదర్శన్ రెడ్డి 16వ వార్డ్ చేతి గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీ గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ పరిపాలన వార్డులలో ఘనసాగుతాం పలికారు ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతుంది, ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని నూతనకల్ లో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో గతంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నే గ్రామ అభివృద్ధికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకు చేరిందని ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు ఉండేదని గుర్తు చేశారు, బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని నేడు ప్రజలు కాంగ్రెస్ పార్టీ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని కోరుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మరో 3,.4నెలలో రైల్వే వంతెన అందుబాటులోకి

**- రైల్వే వంతెన పనులను పరిశీలించినా మాజీ చైర్మన్ పావని జంగయ్య యాదవ్..**





**ఘాట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా ఘాట్కేసర్ గ్రేటర్ హైదరాబాద్ సర్కిల్ లో రైల్వే వంతెన పనులను శనివారం ఘట్కేసర్ మునిసిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. రైల్వే వంతెన నిర్మాణం లో భాగంగా ఈ శనివారం నూతన స్లాబ్ ఏర్పాటు కోసం కింద (స్ట్రక్చర్ ) బేస్ నిర్మాణం పనులను పరిశీలిస్తున్నాం అని తెలిపారు.గత వారం రోజుల క్రితం సంబంధిత కాంట్రాక్టర్ సత్తి రెడ్డి, మరియు ఆర్డ బి అధికారులు మరో 3 లేదా 4 నెలల్లో వంతెన నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకొస్తా అని తెలిపారని, మేడ్చల్ డీసీసీ అధ్యక్షులు, మరియు ఇంచార్జి వజ్రష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపేద్ది సుధేర్ రెడ్డి, ఎలక్షన్ కోడ్ అమలు లో ఉనందున ఈ నెల 20వ తేది వరకు కాంట్రాక్టర్ కి 4 కోట్ల 12 లక్షల నిధులు ఇప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.17 సంవత్సరాలనుండి ఎంతో ఓపికగా ఉన్న ప్రజలు నాయకులు, యువత, మహిళలు అందరు మరో 3 లేదా 4 నెలలు ప్రభుత్వానికి సహకరించాలని ఒక ప్రకటన లో తెలుపారు.ఈ కాంట్రాక్టర్ టీం నరేందర్ గారు, శివ గారు పాల్గొన్నారు..

# బీజేపీ నుండి బిఆర్ఎస్ లోకి

**- హరీష్ రావు సమక్షంలో చేరిన గొల్ల నర్సిములు....**




**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** బిఆర్ఎస్ ప్రభుత్వమంటేనే అన్ని వర్గాల అభివృద్ధి కోరుకునే పార్టీ అని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు, బిజెపి సీనియర్ నాయకులు గొల్ల నర్సిములు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సమర్థంగా బిజెపి ప్రభుత్వం ఎదుర్కోలేక పోవటం వల్లే తాను పార్టీ మారుతున్నానని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అర్చకాలను సమర్థవంతంగా తిప్పి కొట్టగలిగే సత్తా ఒక్క బిఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందని గత 10 సంవత్సరాలలో కెసిఆర్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి దృష్టిలో



పెట్టుకొని గ్రామం పట్టణం రాష్ట్రం అభివృద్ధి కావాలంటే బిఆర్ఎస్ రావాలని అందుకు తగ్గట్టుగా ప్రతాప్ రెడ్డి తో కలిసి తన్నీరు హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు, గొల్ల నరసింహులుకు సాదరంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, పార్టీ కోసం కష్టపడ్డ వారికి మాత్రమే గుర్తింపు లభిస్తుందని అందుకు తగ్గట్టుగా బాధ్యతలు తీసుకోని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు, కార్యక్రమంలో గంజి స్వామి, పాల యాదగిరి, జనార్ధన్, బక్క స్వామి గౌడ్, కృష్ణ, యాదగిరి, సాయి, స్వామి యాదవ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి కి ఇదే చివరి ఎమ్మెల్యే పదవి దళిత మహిళ పై దాడికి నిరసన ప్రెస్ మీట్ లో పత్తి కుమార్ హెచ్చరిక






కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/

మేడ్చల్ జిల్లా ఎల్లంపేట లో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా బి అర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే మల్లారెడ్డి తన గుండాలతో ఎల్లంపేట లో కాంగ్రెస్ మహిళా కార్యకర్త పై దాడి చేపించి, తిరిగి కాంగ్రెస్ పై ఆరోపణలు మల్లారెడ్డి చేస్తున్నాడు. మా మహిళ కార్యకర్తలు గండి సునీత,అరుణ,మరికొందరిపై దాడిపై ప్రభుత్వనికి ఫిర్యాదు చేయడం జరుగుతుంది. దాడి కి తగిన మూల్యం మల్లారెడ్డి, మర్రి రాజశేఖరరెడ్డి అనుభవించాలి అని జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు పత్తి కుమార్ ప్రెస్ మీట్ లో మల్లారెడ్డి కి హెచ్చరిక చేశారు. ఈ సారి ఎమ్మెల్యే పదవి మల్లారెడ్డి కి చివరి సారి అని, ఇక ఎన్ని కుతంత్రంత్రాలు చేసినా మరో సారి మల్లారెడ్డి, అల్లుడు మర్రి రాజశేఖరరెడ్డి ఎమ్మెల్యే కాలేడు,. మా ఎస్సి లు తలచుకొంటే మేడ్చల్ లో తిరగలేవు అని మున్సిపాలిటీ ఎన్నికల పర్యవేక్షణ సభ్యులు, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు పత్తి కుమార్ తీవ్రంగా మండిపడుతూ మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కి హెచ్చరిక చేశారు.

# ఆనంద జ్యోతి హైస్కూల్లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి .**

**- ప్రిన్సిపాల్ భాస్కర్ ను అభినందించినా సింగిరెడ్డి.**

**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్/**
మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం జిహెచ్ఎంసి బోడుప్పల్ సర్కిల్ ఐఐసిటి కాలనీలోని ఆనంద







జ్యోతి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలంతోపాటు ఆహారపు అలవాట్లలో కూడా చాలా మార్పులు వస్తున్నాయని, నేటి పిల్లలు అనుపరితంగా జంక్ ఫుడ్ కు అలవాటు పడుతున్నారని, ఇలాంటి సమయంలో ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం వల్ల పౌష్టికాహారం ఆహారం, వాటి యొక్క ఆవశ్యకత పిల్లలకు తెలుస్తుందని, విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు, ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ భాస్కర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, ఉపాధ్యాయులు సంజీవ, వెంకట్, ప్రేమ్ బాబు, శైలజ, రమాదేవి, జయ, వైష్ణవి, మెహత, అనుష, ఫోరిన్ ,స్వాతి నరసింహ, ఏ శైలజ విద్యార్థులు విద్యార్థుల పాల్గొన్నారు.

# ఎల్లంపేట్ మున్సిపాలిటీలోని డబిల్ పూర్లో ప్రచారం చేసిన. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**మేడ్చల్ వాస్తవ తెలంగాణ.** ఎల్లంపేట్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారాలు జోరుగా అందుకున్నాయి. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సైతం ఎల్లంపేట్ మున్సిపాలిటీలోని డబిల్ పూర్లో విస్తృతంగా క్షేత్రస్థాయిలో ప్రచారం చేశారు. శనివారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు డబిల్ పూర్ 11 వార్డు షేక్ సలాం 12 వార్డు దుడ్డు హేమలత అరుణ్ కుమార్ 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల గౌడ్, 14 వార్డు విగ్నేశ్వర్ రెడ్డి .23వ వార్డు అభ్యర్థి షా మొహమ్మద్ ఆరిఫ్ లను ఆయా వార్డుల ఓటర్లు అత్యధిక మెజారిటీతో ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సిద్దిపేట్, సిరిసిల్ల, గజ్వేల్ ప్రాంతాలను మాత్రమే అభివృద్ధి చేశాయని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం కట్టుకున్నారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో పేదలకు కొత్త రేషన్ కార్డులను ఇవ్వడంలో విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చాక కొత్త రేషన్ కార్డులను అందజేసిందని చెప్పారు. మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగిరి క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి చిన్నపాటి సమస్యలతో పాటు, దీర్ఘకాలికంగా ఉన్నటువంటి ప్రధాన సమస్యలను సైతం ఎన్నుకోబడిన వ్యక్తులు ప్రభుత్వ సహకారంతో పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లే మహిళలకు



ఉచిత బస్సు ప్రయాణం, వంట గ్యాస్ సబ్సిడీ, రైతుబంధు, రుణమాఫీ చేపట్టిందని హర్షం వ్యక్తం చేశారు. కావున స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ఓటర్లు అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ప్రజల నుండి పనులు వస్తువులు చేసిన కేసీఆర్ ప్రభుత్వం కేవలం గజ్వేల్, సిద్దిపేట్, సిరిసిల్ల నియోజకవర్గాలను మాత్రమే అభివృద్ధి చేశారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు.

# ఆఫర్ల ఉచ్చులో పడితే ఆగమవుతారు - ఇల్లు కొనేముందు రెరా ఏం చెబుతుందో తెలుసుకోండి



**హైదరాబాద్ :** ఊర్లో పొలం అమ్మిన డబ్బు ఉంది కదా! హైదరాబాద్ లో ఒక మంచి ఇల్లు? కొనుకుందాం. నాకు తెలిసిన మంచి బ్రోకర్? ఉన్నాడు తన వద్ద తక్కువ రేట్లో, మనతో ఉన్న బడ్జెట్?లో ఇల్లు కొనేద్దాం". మీరు కూడా ఇంట్లో డబ్బుంది కదా అని ఇలా బ్రోకర్లను నమ్మి వెంటనే నిర్ణయాలు తీసుకుంటున్నారా? అయితే మీరు మోసపోయినట్లే అనే విషయాన్ని గ్రహించాలి. ఇల్లు కొనుగోలు చేసే సమయంలో ప్రీలాంచ్ పేరుతో ఇస్తున్న ఆకర్షణీయమైన ఆఫర్లకు మోసపోకుండా కొనుగోలుదారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (రెరా), క్రెడాయ్ హైదరాబాద్ స్పష్టం చేశాయి.

అవసరమైన అన్ని అనుమతులు ఉన్న, రెరాలో నమోదు అయిన ప్రాజెక్టులనే ఎంపిక చేసుకోవాలని సూచించాయి. గతంలో ఇల్లు కొనేవారు ప్రతి పత్రం, అనుమతిని జాగ్రత్తగా పరిశీలించేవారు. కాని ఇప్పుడు ప్రభుత్వమే రక్షణ కల్పిస్తుందన్న నమ్మకంతో కనీస పరిశీలన లేకుండా ప్రీలాంచ్ దశలోనే పెట్టుబడులు పెడుతున్నారని రెరా, క్రెడాయ్ అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. భారీ రాయితీలు, తక్కువ ధరలు చూపిస్తూ ఆకర్షించే ఆఫర్ల విషయంలో కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. రెరా అనుమతి లేకపోతే పెట్టుబడికి ముప్పే : ఎంత పెద్ద బిల్డర్ లేదా ప్రముఖ బ్రాండ్ అయినా సరే రెరా అనుమతి లేనిదే ప్రీలాంచ్ ప్రాజెక్టుల్లో పెట్టుబడి పెట్టడం ప్రమాదకరమని స్పష్టం చేశారు. రెరా నిబంధనలకు విరుద్ధంగా జరిగే ప్రాజెక్టులపై బిల్డర్లకు జరిమానాలు విధించినా, కొనుగోలుదారుల డబ్బును పూర్తిగా తిరిగి ఇప్పించడం చాలా సందర్భాల్లో కష్టంగా మారుతోందని తెలిపారు. చట్టపరమైన రక్షణ ఎప్పుడు లభిస్తుంది? : రెరాలో నమోదు అయిన ప్రాజెక్టుల్లో ఇల్లు కొంటే నిర్మాణం ఆలస్యంమైనా, ప్రాజెక్టు పూర్తిగా విఫలమైనా, వడ్డీతో సహా పెట్టుబడిని తిరిగి పొందేందుకు రెరాను ఆశ్రయించే చట్టబద్ధమైన హక్కు ఉంటుందని అధికారులు వివరించారు. ఈ రెరా అనుమతి లేకుండా జరిగే లావాదేవీల్లో ఈ రక్షణ ఉండదని స్పష్టం చేశారు. అపోహలు నమ్మవద్దు : భూమి పూర్తిగా కొనుగోలు చేయకుండానే ప్రీలాంచ్ కార్యకలాపాలు చేపట్టిన సందర్భాల్లో రెరా జోక్యం చేసుకుని డబ్బు తిరిగి ఇప్పిస్తుందన్న అభిప్రాయం పూర్తిగా అపోహ మాత్రమేనని తెలిపారు. అటువంటి సందర్భాల్లో కొనుగోలుదారులే నష్టపోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. మార్కెట్‌కు దెబ్బతీసే అక్రమ రాయితీలు : భారీ డిస్కౌంట్లతో జరిగే అక్రమ విక్రయాలు మొత్తం రియల్ ఎస్టేట్ మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని క్రెడాయ్ హైదరాబాద్ పేర్కొంది. నిజాయతీ గల ఏ బిల్డర్ కూడా 50 శాతం వరకు రాయితీలు ఇవ్వలేరన్న వాస్తవాన్ని కొనుగోలుదారులు గుర్తుంచుకోవాలని సూచించింది. జీవితకాల కష్టార్జితం జాగ్రత్త : ఇల్లు కొనుగోలు చేయడం జీవితంలోనే అతిపెద్ద ఆర్థిక నిర్ణయమని, జీవితకాల కష్టార్జితాన్ని పెట్టుబడిగా పెడుతున్నారని గుర్తు చేసింది. తక్కువ ధర వస్తుందన్న ఆశతో, ఆఫర్లకు లొంగి రిస్క్ తీసుకోవద్దని సూచించింది. వేలం భూములపై ప్రత్యేక నిఘా : ప్రభుత్వం వేలం వేసిన భూములను పూర్తిగా కొనకముందే కొందరు డెవలపర్లు ప్రీలాంచ్‌కు వెళ్లి డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. అలాంటి సందర్భాల్లో బిల్డర్ ప్రభుత్వానికి పూర్తి చెల్లింపులు చేయకపోతే కొనుగోలుదారుల పరిస్థితి ఏమిటన్నది ముందే ఆలోచించాలని హెచ్చరించారు. తొందర పాటు నిర్ణయాలు వద్దు : ఇల్లు కొనేటప్పుడు తొందరపడకుండా అన్ని అనుమతులు, పత్రాలు, రెరా నమోదు వివరాలను పూర్తిగా తనిఖీ చేసిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని సూచించారు. క్రెడాయ్--రెరా సమన్వయం : అనుమతులు లేకుండా ప్రీలాంచ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న డెవలపర్లు, ఏజెంట్లను గుర్తించేందుకు క్రెడాయ్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రెరాకు సమాచారం అందిస్తోందని తెలిపింది. అలాగే ప్రజల్లో అవగాహన కల్పిస్తూ నిర్మాణ రంగంలో పారదర్శకత పెంచేందుకు కృషి చేస్తోందని పేర్కొంది.

# ఎక్కువ బోర్లు వేయకుండా చర్యలు తీసుకోవాలి. తాండూర్ తహసీల్దార్‌కు బారెపల్లి గ్రామస్తుల వినతి



**తాండూర్, ఫిబ్రవరి 7 :** వ్యవసాయ బోర్లు వేయడం వల్లనే గ్రామంలో తాగునీటికి, భూగర్భ జలలాకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అలాంటి బోర్లు వేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ రేచిని గ్రామపంచాయతీ పరిధి బారెపల్లి గ్రామస్తులు శనివారం మంచిర్యాల జిల్లా కలెక్టర్, తాండూర్ తహసీల్దార్ జ్యోత్స్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. జానకిప్రసాద్ అనే వ్యక్తి గ్రామానికి దగ్గరలో 40 ఎకరాలు భూమి కొనుగోలు చేశారు. అందుకుగాను అతను తన చేనులో వ్యవసాయ బోర్లను వేయించాడు. అక్కడ వ్యవసాయానికి సరిపడా నీరు అందకపోవడంతో మా గ్రామానికి 200 మీటర్ల దూరంలో ఒక గుంట భూమిని కొనుగోలు చేసి అందులో అధిక సంఖ్యలో బోర్లు వేసి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న అతని వ్యవసాయ భూమికి అందించడానికి ప్రయత్నం చేస్తుండగా గ్రామస్తులందరం కలిసి ఆ బోరు నిర్మాణ పనులను అడ్డుకోవడం జరిగింది. మా గ్రామానికి రానున్న రోజుల్లో త్రాగునీటి సమస్య ఏర్పడుతుంది. కాబట్టి అధికారులు స్పందించి దగ్గరలో వ్యవసాయ బోర్లు వేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వ్యవసాయానికి సంబంధించి బోర్లు రెండు కిలోమీటర్ల దూరంలో అనుమతులు ఇవ్వాలని కోరారు. అలాగే జానకి ప్రసాద్ మా ఊరికి దగ్గరలో వేసిన బోరును దానిని పూర్తిగా డిస్మిటల్ చేయాల్సిందిగా కోరారు.

# కాంగ్రెస్ కు ఓట్లు వేస్తే మరోసారి మోసపోయినట్లే..

**- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు.**





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలో తూప్రాన్ ను మున్సిపాలిటీ చేసి 250 కోట్ల అభివృద్ధి పనులు చేశామని అభివృద్ధి పనులు చేసిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని ఆధిపత్యం చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆధిపత్యం కావాలా అభివృద్ధి కావాలని నిర్ణయించుకోవాలని రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తూప్రాన్ లో రోడ్ షో నిర్వహించి బస్టాండ్ వద్ద జరిగిన సమావేశంలో మాట్లాడారు. తూప్రాన్ మున్సిపాలిటీ చేసి 250 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 26 నెలల అయినప్పటికీ 2000 పెన్షన్ 4000 ఇవ్వలేదని ఆర్టీసీ బస్సులలో భార్యలకు ఉచిత ప్రయాణం భర్తలకు రెట్టింపు చార్జీ పేరుతో వసూలు చేస్తున్నారని అన్నారు. రెండున్నర ఏండ్ల కాంగ్రెస్ పాలనలో రేవంత్ రెడ్డి తిట్లు బూతులు మాట్లాడడం తప్ప ఏమీ లేదని గుంతలను సైతం పూడ్చలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో ఏమి అభివృద్ధి జరిగింది చూస్తున్నారని రేవంత్ రెడ్డి హయంలో ఏమి అభివృద్ధి జరిగింది ప్రజలు చూస్తున్నారని రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఏ కష్టం వచ్చినా నేను మీకు అండగా ఉంటానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో భూముల ధరలు పాతాళానికి బంగారం ధర ఆకాశానికి పోయిందని అన్నారు. భూములను కొనేవారు కరువయ్యారని కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఇది అని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వృద్ధాప్య పెన్షన్ 4000 రూపాయలు ఇవ్వలేదని కళ్యాణ లక్ష్మి వారికి తులం బంగారం ఇవ్వలేదని మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు నేలకు 2500 ఇవ్వలేదని విమర్శించారు. తూప్రాన్ కు తాగునీటి సౌకర్యం కల్పించామని అన్నారు. సమస్యలు లేని తూప్రాన్ గా తీర్చిదిద్దామని బి ఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. రైతుబంధు ఐదు సార్లు ఇవ్వాల్సి ఉండగా రెండుసార్లు మాత్రం ఇచ్చారు, ఇంకా 3 విడతలు ఇవ్వకుండా ఎగ్గొట్టారన్నారు. ఫిబ్రవరి నెల వచ్చిన రైతుబంధు ఊసే లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి హయంలో రంజాన్ తోఫా పోయిందని అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు పోయాయని అన్నారు పోలీస్ అధికారులు తమ కార్యకర్తలను బెదిరిస్తున్నారని సమాచారం ఉందని పోలీసు అధికారులు న్యాయపరంగా చట్టపరంగా పనిచేయాలని కార్యకర్తలను వేధిస్తే తమ ప్రభుత్వం వచ్చాక వారి సంగతి చూస్తామన్నారు. ఒకటవ అభ్యర్థి బొంది రజిని రాఘవేంద్ర గౌడ్ రెండోవాడు అభ్యర్థి అనిల్ రెడ్డి మూడో వార్డు అభ్యర్థి సత్య లింగం నాలుగవ అభ్యర్థి రాథోడ్ జైపాల్ ఐదవ వార్డుప్రియాంక జగపతి ఆరో వార్డు అభ్యర్థి కొక్కొండ సమతా కాశిరెడ్డి ఏడవ వార్డు మన్నె నాగరాజు ఎనిమిదో వార్డు బొడ్డురాధా శ్రీనివాస్ 9వ వార్డు ఐలేష్ యాదవ్ పదో వాడు లక్ష్మి మల్లేష్ 11 వ వార్డు సుదర్శన్ 12 వార్డు అరుణ వెంకట్ గౌడ్ 13వ వార్డు చెలిమెల రాములు 14వ వార్డు రజిని ధనరాజు 15వ వార్డు మన్నెమ్మ అంజా గౌడ్ 16 వార్డు బుక్క స్రవంతి విజయ్ లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభ్యర్థులను గెలిపించండి మీకు అండగా నేను ఉంటా అని అన్నారు వచ్చే రెండేళ్లలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అభ్యర్థులు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,గజ్వేల్ ఇంచార్జి ప్రతాప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి, కల్లూరు హరికృష్ణ, పట్టణ ఇంచార్జి సతీష్ చారి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు

# పదవి కోసం కాదు ప్రజా సేవే లక్ష్యంగా

**- ఆశీర్వదించండి మీరు కోరుకున్న అభివృద్ధి చూపిస్తా..**
**- 13 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి :దేవత సాయికిరణ్.**





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ వినూత్నంగా పండ్లు, కూరగాయల, వ్యాపారస్తులతో కాసేపు ముచ్చటించి వారి కష్ట సుఖాలను తెలుసుకుని పళ్ళు కూరగాయలను అమ్మారు, కొత్తరకం ఆలోచనలతో ప్రజలతో మమేకమై దూసుకుపోతున్న బీజేపీ అభ్యర్థి ప్రముఖ న్యాయవాది దేవత సాయికిరణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నాయకుడిలా కాదు సేవకుడిలా పనిచేస్తాను వార్డుని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి మీరు కోరుకున్నట్టుగానే చేస్తాను అందుకు మార్పుకోసం ఒక అవకాశం ఇవ్వాలని తూప్రాన్ మున్సిపల్ 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దేవత సాయి కిరణ్ అన్నారు. శనివారం పట్టణంలోని పలు వార్డులలో బీజేపీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆస్తుల కోసం రాజకీయాలకు వచ్చిన వారికీ, అభివృద్ధి కోసం వచ్చిన వారికీ మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలన్నారు. మోడీ నాయకత్వం లో కేంద్రం లో బీజేపీ చేపడుతున్న అభివృద్ధి ని చూసి తనకు ఓటు వేయాలని అన్నారు. 13వ వార్డు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎలక్షన్ ల సమయంలో హంగామా చేసే పార్టీలను నమ్మి మోసపోవద్దని అన్నారు. బీజేపీ పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ వ్యక్తి అభివృద్ధి పార్టీ కాదు అని ప్రజల అభివృద్ధి పార్టీ అని అన్నారు. అవినీతి లేని అభివృద్ధి కోసం బీజేపీ కి ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచారం లో మహిళలు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

# నాగారం ఓల్డ్ విలేజ్ లో కొటమైసమ్మ దేవాలయం. గూడూరు పెంటయ్య చే పునర్నిర్మాణం

**- తిరుపతి నుండి ప్రత్యేకమైనా రాళ్ళు,ప్రముఖులైన శిల్పుల చే నిర్మాణం..**





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ లో ఓల్డ్ విలేజ్ లోనీ పురాతనమైన కోటమైసమ్మ దేవాలయం ప్రసిద్ధ మైనది. నాగారం వాస్తవ్యులు గూడూరు పెంటయ్య గౌడ్ తన స్వంత ఖర్చులతో ఈ గుడి నిర్మాణనికి పూనుకున్నారు. నాగారం డివిజన్ లో గూడూరు పెంటయ్యా గౌడ్ పేరున్నా, పరపతి,రాజకీయ పలుకుబడి కలిగినా ఆదర్శ వంతమైనా కుటుంబం. కోట మైసమ్మ గుడి నిర్మాణనికి ప్రముఖంగా, పేరున్న శిల్పులచేత మరియు తిరుపతి నుండి ప్రత్యేకమైన రాళ్ళ ను తెచ్చి నిష్టతగా, గుడి నిర్మాణనానికి పూనుకోవడం గొప్పా విషయం అని నాగారం డివిజన్ ప్రజలు, పెద్దలు,నాయకులు,ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గూడూరు కృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,ఆంజనేయులు గౌడ్, చక్రపాణి గౌడ్, రమేష్ గౌడ్, మహేష్ గౌడ్, సతీష్ గౌడ్ మరియు నాగారం ప్రజలు పాల్గొన్నారు.

# కట్టమైసమ్మ జాతర సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

**- జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసుల సూచనలు -**
**- భారీ వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాలు**




**సురారం, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు**
సురారం ప్రాంతంలో నిర్వహించనున్న ప్రసిద్ధ శ్రీ కట్టమైసమ్మ జాతరను పురస్కరించుకుని, జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు రోజుల పాటు ప్రత్యేక ట్రాఫిక్ ఆంక్షలు అమలులోకి రానున్నట్లు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయ వర్గాలు తెలిపాయి. జాతర నేపథ్యంలో భక్తుల రాకపోకలు భారీగా పెరిగే అవకాశం ఉన్నందున, ట్రాఫిక్ రద్దీ నివారణతో పాటు ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలుగా ఈ ఆంక్షలను అమలు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు ఫిబ్రవరి 8వ తేదీ ఉదయం 5.00 గంటల నుంచి ఫిబ్రవరి 9వ తేదీ రాత్రి 11.30 గంటల వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. భారీ వాహనాలకు మార్గ మళ్లింపులుజాతర సజావుగా నిర్వహించేందుకు భారీ వాహనాల రాకపోకలపై ప్రత్యేక నియంత్రణలు విధించినట్లు జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. బాలానగర్ నుంచి గండిమైసమ్మ వైపు వెళ్లే భారీ వాహనాలు జీడిమెట్ల -- ఇండస్ట్రియల్ ఏరియా -- దూలపల్లి రోడ్ -- బహదూర్‌పల్లి ఎక్స్ రోడ్ మార్గం గుండా గండిమైసమ్మ వైపు మళ్లించబడతాయి అన్నారు. గండిమైసమ్మ ఎక్స్ రోడ్ నుంచి బాలానగర్ వైపు వచ్చే భారీ వాహనాలు బహదూర్‌పల్లి జంక్షన్ -- దూలపల్లి గ్రామ జంక్షన్ -- ఇండస్ట్రియల్ ఏరియా -- జీడిమెట్ల కామన్ -- శాపూర్‌నగర్ మార్గం ద్వారా బాలానగర్ వైపు వెళ్లాలని సూచించారు. ప్రజలకు ట్రాఫిక్ పోలీసుల విజ్ఞప్తిజాతర సందర్భంగా అమలు చేస్తున్న ట్రాఫిక్ ఆంక్షలను వాహనదారులు, ప్రజలు గమనించి ముందస్తుగా ప్రయాణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కోరారు. జాతర రోజుల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియంత్రణ చర్యలు విజయవంతంగా అమలయ్యేందుకు ప్రజల సహకారం అత్యంత అవసరమని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

# కీసర గుట్టలో భద్రత పర్యవేక్షణ లో మల్కాజ్ గిరి పోలీస్ కమిషనర్ రేట్ ఆధ్వర్యంలో సమీక్షా

**- భద్రత, ట్రాఫిక్ లో ఎలాంటి అవాంతరాలు ఉండకూడదు.. కమిషనర్ అవినాష్ మహంతి.**

కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా కీసరగుట్ట లో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు మల్కాజ్‌గిరి కమిషనర్ ఆఫ్ పోలీస్ అవినాష్ మహంతి , మల్కాజ్‌గిరి డీసీపీ శ్రీధర్, ట్రాఫిక్ డీసీపీ, రోడ్ సేఫ్టీ డీసీపీ అదనపు ఎస్పీ, ఏసీపీ జవహర్‌నగర్, ట్రాఫిక్ ఏసీపీ కీసరగుట్ట ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయం పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, భక్తుల సౌకర్యాలపై అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం కీసర పోలీస్ స్టేషన్‌ను కూడా సందర్శించారు.





ఈ కార్యక్రమంలో కీసర ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎస్.ఐ.లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది హాజరయ్యారు.

# హరీశ్‌రావుకు నిరసన సెగ డౌన్ డౌన్ అంటూ హోరెత్తిన నినాదాలు

సిద్దిపేట, ఫిబ్రవరి 7 : గజ్వేల్ – ప్రజ్ఞాపూర్‌లోని ముంపు గ్రామాల్లో శనివారం మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు( నిరసన సెగ తగిలింది. హరీశ్ రావు రాకముందే.. ఆర్ అండ్ ఆర్ కాలనీ ముంపు గ్రామాల ప్రజలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా నిరసనకారులు 'హరీశ్‌రావు డౌన్ డౌన్' అంటూ నినాదాలు చేశారు. మరోవైపు బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా ప్రతి నినాదాలు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ముంపు గ్రామాల బాధితులు, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య పోటా పోటీ నినాదాలు కొనసాగాయి. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారి, ఇరువర్గాలు ఒకరిపై ఒకరు చెప్పులు విసురుకోవడంతో స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు.. ఇరువర్గాలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీఛార్జ్ చేయడంతో ఉద్రిక్తత కొంతమేర తగ్గింది. ఈ పరిణామాల నేపథ్యంలో హరీశ్‌రావు.. గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లోనే నిలిచిపోయినట్లు సమాచారం. ప్రస్తుతం అక్కడ భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



# హైదరాబాద్‌కు దీటుగా మెగా సిటీ కారిడార్ రేవంత్ సర్కార్ పెంటాసిటీ మాస్టర్ ప్లాన్ ఆ 5 నగరాలను కలుపుతూ

హైదరాబాద్, ఫిబ్రవరి 7 : తెలంగాణలో అభివృద్ధి అంతా హైదరాబాద్ చుట్టూనే కేంద్రీకృతమై ఉంది. ఇది కాదనలేని సత్యం. తెలంగాణ వ్యాప్తంగా డెవలప్‌మెంట్ జరగాలంటే నగరాలను విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. హైదరాబాద్ తర్వాత అతి పెద్ద నగరాలుగా వరంగల్, కరీంనగర్ పట్టణాలు నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి సరికొత్త, వినూత్నమైన విజన్‌ను ఆవిష్కరించారు. ఇప్పటికే 'ఫ్యూచర్ సిటీ' పేరుతో హైదరాబాద్ రూపురేఖలను మారుస్తున్న ప్రభుత్వం.. తాజాగా వరంగల్ ట్రై సిటీలు– హుజూర్‌నగర్, కరీంనగర్ నగరాలను కలిపి 'పంచనగరి' (ౢావఙ్ఖిఎఙఎ )గా తీర్చిదిద్దే బృహత్తర సంకల్పం తీసుకుంది. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. కరీంనగర్ జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్ చేసిన ప్రకటన ఉత్తర తెలంగాణ భవిష్యత్తును మార్చే ఒక మాస్టర్ ప్లాన్‌లా కనిపిస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలుగా ఉండగా.. సైబరాబాద్‌తో కలిపి అది ట్రై సిటీగా మారింది. ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీ పూర్తయితే అది క్వాడ్ సిటీ అవుతుంది. అయితే, ఉత్తర తెలంగాణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని వరంగల్, హన్మకొండ, కాజీపేట (త్రినగరి)




ప్రాంతాలను కరీంనగర్, హుజూరాబాద్‌లతో అనుసంధానిస్తూ ఒకే 'సిటీ బెల్ట్'గా మార్చాలని రేవంత్ ప్లాన్ చేస్తున్నారు. ఇదే రేవంత్ రెడ్డి కలలుగంటున్న 'పంచనగరి'. అభివృద్ధే ధ్యేయంగా. హైదరాబాద్ నగరంపై విపరీతమైన ఒత్తిడిని తగ్గించి, ఉపాధిని వికేంద్రీకరించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది. ఈ కారిడార్‌లో వరంగల్, కరీంనగర్ నగరాల వెలుపల రింగ్ రోడ్లను () నిర్మించి, వాటిని అనుసంధానించడం ద్వారా రవాణా వేగవంతం చేయటం లక్ష్యంగా పెట్టుకున్నారు. రెండు నగరాల మధ్య భారీ ఇంటిగ్రేటెడ్ డంప్ యార్డ్‌ను ఏర్పాటు చేసి, బయో వేస్ట్ పవర్ ప్లాంట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడం, ఐటీ సెక్టార్ హబ్‌లను ఏర్పాటు చేయడంతో పాటు, ఇతర ఉపాధి మార్గాలకు ఈ ప్రాంతాన్ని కేంద్రంగా మార్చటం లక్ష్యంగా పెట్టుకున్నారు. వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయం పూర్తి చేయడం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ఏర్పాటు ఈ ప్రాజెక్టులో కీలకంగా మారనున్నాయి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను రేవంత్ రెడ్డి మూడు మండలాలుగా విభజించారు. : హైదరాబాద్ లోపల ఉండే కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, , ప్రతిపాదిత ప్రాంతీయ రింగ్ రోడ్ మధ్య ఉన్న తయారీ రంగం. =ూ=జు: రీజినల్ రింగు రోడ్డుకు ఆవల ఉండే వ్యవసాయ అనుబంధ రంగాల ప్రాంతం. ఈ విభజనలో వరంగల్–కరీంనగర్ కారిడార్ తెలంగాణకు మరో హైదరాబాద్‌లా నిలవనుంది. తెలంగాణ అభివృద్ధి అంటే కేవలం హైదరాబాద్ మాత్రమే కాకుండా.. టైర్–2 నగరాలను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా సమతుల్య అభివృద్ధి సాధ్యవ ఎవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. వరంగల్ ఇప్పటికే విద్యా కేంద్రంగా ఉంది. దానికి కరీంనగర్ పారిశ్రామిక శక్తి తోడైతే ఉత్తర తెలంగాణ ఒక శక్తివంతమైన గ్రోత్ ఇంజిన్‌గా మారు నుంది. స్థానిక యువతకు ఉపాధి లభించడమే కాకుండా, ఎస్టేట్, వ్యాపార రంగాలు కొత్త పుంతలు తొక్కే ఛాన్స్ ఉంది.

# విజయశాంతి రెడ్డి సూసైడ్ కేసు అసలు నిజాన్ని బయటపెట్టిన పోలీసులు

హైదరాబాద్, ఫిబ్రవరి 7: హైదరాబాద్ శివారులోని చర్లపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన తల్లీపిల్లల సూసైడ్ కేసులో మిస్టరీ వీడింది. డిప్రెషన్‌తోనే విజయశాంతి రెడ్డి ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసుల విచారణలో నిర్ధారణ అయింది. కొన్నాళ్లుగా ఆమె మానసిక ఒత్తిడితో బాధపడుతున్నట్టు గుర్తించారు. ఈ కేసుపై మరింత లోతుగా విచారణ చేపట్టారు పోలీసులు. మొదటి నుంచీ పిల్లలు తల్లి మాట తూచా తప్పకుండా పాటించేవారని తెలుస్తోంది. పిల్లలపై ఉన్న ఆ కంట్రోల్‌తోనే విజయశాంతి రెడ్డి వారిని వెంట తీసుకెళ్లారు. తల్లి ఏం చెప్పినా చేసేందుకు సిద్ధమైన పిల్లలు.. ఆమెతో కలిసి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ ఘటనలో రెండో ఫోన్ వాడారనే ప్రచారంలో నిజం లేదని పోలీసులు తెలిపారు. చనిపోవడానికి ముందు వారం రోజుల కాల్ డేటాపై విచారణ జరిపిన పోలీసులు.. ఎలాంటి అనుమానాస్పద అంశాలూ లభించలేదని తేల్చారు. కాగా.. జనవరి 30న రాత్రి చర్లపల్లి– ఘట్‌కేసర్ మధ్య రైల్వే ట్రాక్‌లపై సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని విజయ శాంతి రెడ్డి (38), ఆమె కుమార్తె చేతన రెడ్డి (18), కుమారుడు విశాల్ రెడ్డి (17)లు గూడ్స్ రైలు కింద పడి మృతి చెందారు. ఘటనా స్థలంలో విజయశాంతి రెడ్డి కారులో సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తనకు జీవించాలని లేదని, పిల్లలను ఒంటరిగా వదలి వెళ్లలేను.. అంటూ రాశారు. ఈ కేసు విచారణలో భాగంగా విజయ ఫోన్, ల్యాప్‌టాప్‌లను ఫోరెన్సిక్ అనాలిసిస్‌కు పంపించారు. చివరకు డిప్రెషన్‌తోనే ఆమె తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసుల విచారణలో తేలింది.



# మార్చి 15 నుంచి అమల్లోకి వాహన్ ఇక ఆర్‌సీ కోసం ఎదురుచూపులు ఉండవు

హైదరాబాద్, ఫిబ్రవరి 7 :తెలంగాణ రాష్ట్రంలోని వాహనదారులకు ప్రభుత్వం ఒక తీపి కబురు అందించింది. వాహనాల రిజిస్ట్రేషన్, సంబంధిత సేవలను పూర్తిగా సరళతరం చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి చెందిన 'వాహన్' పోర్టల్‌ను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయ ంంచింది. ఈ కొత్త విధానం మార్చి 15 నుంచి అధికారికంగా ప్రారంభం కానుంది. దీనివల్ల మధ్యవర్తుల ప్రమేయం తగ్గి, పారదర్శకమైన సేవలు నేరుగా ప్రజల అరచేతిలోకి రానున్నాయివాహన్ పోర్టల్‌తో మారనున్న సేవలు:ఇప్పటివరకు రాష్ట్ర రవాణా శాఖ సొంత సాఫ్ట్‌వేర్ ద్వారా సేవలను అందించేది. అయితే, ఇప్పుడు జాతీయ స్థాయి పోర్టల్ అయిన 'వాహన్'లోకి మారడం వల్ల వాహనదారులకు అనేక లాభాలు కలగనున్నాయి. పేపర్‌లెస్ రిజిస్ట్రేషన్: కొత్త వాహనం కొన్నప్పుడు ఆర్‌టీఓ ఆఫీసుకి వెళ్లి గంటల కొద్దీ లైన్లలో నిలబడాల్సిన పని ఉండదు. డీలర్ పాయింట్ వద్దే ఆన్‌లైన్‌లో




పత్రాలను అప్‌లోడ్ చేసి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవచ్చు. స్మార్ట్ ఆర్‌సీ నేరుగా ఇంటికే: రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యాక, మీ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ నేరుగా పోస్ట్ ద్వారా మీ ఇంటి చిరునామాకే వస్తుంది. దీనివల్ల ఆఫీసుల చుట్టూ తిరిగే శ్రమ తప్పుతుంది. నేషనల్ డేటాబేస్ అనుసంధానం: మీ వాహనం వివరాలన్నీ జాతీయ స్థాయి డేటాబేస్‌లో ఉండటం వల్ల, దేశంలో ఎక్కడైనా ట్రాఫిక్ పోలీసులు అడిగినప్పుడు ఆన్‌లైన్‌లో వివరాలు చూపెట్టడం సులభం అవుతుంది. ఆన్‌లైన్ ఫీజు చెల్లింపు: గ్రీన్ ట్యాక్స్, లైఫ్ టైమ్ ట్యాక్స్ లేదా ఇతర రుసుములను నేరుగా పోర్టల్ ద్వారా డెబిట్/క్రెడిట్ కార్డులు లేదా యూపీఐ ) ద్వారా చెల్లించవచ్చు. ఎందుకు ఈ నిర్ణయం? రవాణా శాఖలో అవినీతిని అరికట్టడానికి, ప్రజలకు త్వరితగతిన సేవలను అందించడానికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. 'వాహన్'తో పాటు లైసెన్స్ సేవల కోసం ఇప్పటికే 'సారథి' () పోర్టల్‌ను రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్నారు. మార్చి 15 నుంచి రెండు వ్యవస్థలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడంతో తెలంగాణ రవాణా శాఖ పూర్తి డిజిటలైజ్ కానుంది.

# లోన్ యాప్స్ కిరాతకం ఐదు నెలల్లో రూ.36 లక్షల అధిక వసూలు




**హైదరాబాద్, ఫిబ్రవరి 7:** నేటి డిజిటల్ యుగంలో 'తక్షణ రుణం' అంటూ సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు. సామాన్యుల పాలిట మృత్యుపాశాలుగా మారుతున్నాయి. తాజాగా హైదరాబా ద్‌లోని సనత్ నగర్‌కు చెందిన ఒక వ్యక్తి, అక్రమ లోన్ యాప్‌ల వేధింపులు తాళలేక ఏకంగా రూ. 36.16 లక్షలు పోగొట్టుకున్న ఘటన కలకలం రేపుతోంది. అసలేం జరిగింది? బాధితుడు 2025 ఆగస్టులో గూగుల్ ప్లే స్టోర్ నుంచి 'లోన్ రాడార్', 'క్విక్ ఫండ్స్' అనే యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకున్నాడు. మొదట్లో చిన్న మొత్తంలో రుణం తీసుకున్న ఆయన.. దానిని సకాలంలో తిరిగి చెల్లించాడు. బాధితుడి నిజాయతీని ఆసరాగా చేసుకున్న ఆయా లోన్ యాప్‌ల నిర్వాహకులు.. అసలు అడగకుండానే ఆయన ఖాతాలోకి భారీ మొత్తంలో డబ్బులు జమ చేయడం ప్రారంభించారు. వేధింపుల పర్వం.. 6వ రోజు నుంచే నరకం7 రోజుల గడువు అని చెప్పి, 6వ రోజు నుంచే లోన్ యాప్ నిర్వాహకులు అసలు స్వరూపాన్ని బయటపెట్టారు. యాప్ ద్వారా అతని పర్సనల్ డేటా చోరీ చేశారు. సదరు లోన్ యాప్స్ డౌన్లోడ్ చేసే సమయంలో బాధితుడి అనుమతితో కాంటాక్ట్ లిస్ట్, గ్యాలరీని యాక్సెస్ చేసుకున్నారు. మార్ఫింగ్ మాయాజాలం.. బ్లాక్ మెయిలింగ్బాధితుడి ఫోన్ నుంచి ఫొటోలను సేకరించి, వాటిని అశ్లీల చిత్రాలుగా మార్చారు. డబ్బులు కట్టకపోతే ఆ అశ్లీల చిత్రాలను.. అతడి బంధువులు, స్నేహితులకు పంపిస్తామని బెదిరింపులకు దిగారు.

# విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించేలా సిలబస్‌లో మార్పులు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 7: కాకతీయ విశ్వవిద్యాలయంలో బోధన, పరిశోధనల నాణ్యతను మరింత మెరుగుపరిచే దిశగా పాఠ్యప్రణాళికలో విస్తృతమైన, సమకాలీన మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయంలోని సైన్స్ విభాగాధిపతులు, పాఠ్యప్రణాళిక కమిటీ అధ్యక్షుడు, సైన్స్ విభాగాల డీన్ జి. హనుమంతు సమక్షంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వీసీ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించేలా, సమాజ అవసరాలకు అనుగుణంగా సిలబస్‌లో మార్పులు తీసుకురావాలని సూచించారు. 2026– 27 విద్యా సంవత్సరం నుంచే ఈ మార్పులు అమలులోకి వచ్చే విధంగా ఒక నెల వ్యవధిలో పాఠ్య ప్రణాళికను పునఃసిద్ధం చేయాలని ఆయా విభాగాలను ఆదేశించారు. ప్రతి సబ్జెక్టుకు అనుగుణంగా భారతీయ జ్ఞాన వ్యవస్థ (ఇండియన్ నాలెడ్జ్? సిస్టమ్)కు సంబంధించిన అంశాలను పాఠ్య ప్రణాళికలో తప్పనిసరిగా చేర్చాలని సూచించారు. భారతదేశానికి చెందిన సంప్రదాయ విజ్ఞానం, శాస్త్రీయ ఆలోచనలు, పరిశోధనా విధానాలు విద్యార్థులకు అవగాహన కలిగేలా ఈ అంశాలు ఉండాలని పేర్కొన్నారు.



విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడేలా విలువాధారిత అదనపు కోర్సులు (వాల్యూ అడిషన్ కోర్సులు) ప్రతి విభాగంలో తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. సిలబస్ ను రూపొందించే సమయంలో పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, పరిశ్రమలు, ఇతర సంబంధిత వర్గాల (స్టేక్ హోల్డర్లు) అభిప్రాయాలు, సూచనలు కూడా తీసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీ సామర్థ్యాన్ని పెంచుతుందని. ప్రస్తుత ప్రపంచ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కృత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తోపాటు క్వాంటం సాంకేతికతల వంటి ఆధునిక, భవిష్యత్ ప్రాధాన్యత కలిగిన అంశాలను పాఠ్య ప్రణాళికలో పొందుపరచాలని ప్రతాప్‌రెడ్డి సూచించారు. ఇది విద్యార్థుల్లో అంతర్జాతీయ స్థాయిలో పోటీ సామర్థ్యాన్ని పెంచుతుందని, ప్రతి కోర్సుకు సంబంధించి కోర్సు ఫలితాలు, కార్యక్రమ ఫలితాలు, కార్యక్రమానికి ప్రత్యేకమైన ఫలితాలను (కోర్సు అవుట్ కమ్‌లు, ప్రోగ్రాం అవుట్ కమ్ లు, ప్రోగ్రాం స్పెసిఫిక్ అవుట్ కమ్‌లు) స్పష్టంగా పాఠ్యప్రణాళికలో పొందుపరచాలని ఆయా విభాగాల అధ్యయన మండలి సభ్యులు(బోర్డు ఆఫ్ స్టడీస్) ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా కోర్సుల రూపకల్పనలో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, పరిశోధన దృక్పథం, ఉద్యోగావకాశాలు, సమకాలీన సమాజ సమస్యలకు పరిష్కారాలు సూచించే అంశాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠ్యప్రణాళిక విద్యార్థులను ఉద్యోగోన్ముఖులుగా, పరిశోధనాభిలాషులుగా తీర్చిదిద్దేలా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వివిధ సైన్సు విభాగాల విభాగాధిపతులు, పాఠ్యప్రణాళిక అధ్యక్షుడితోపాటు డీన్ ఆచార్య జి.హనుమంతు, పరిక్షల నియంత్రణ అధికారి రాజేందర్, కాంపస్ కాలేజీ టి.మనోహర్, ఐ.క్యు.ఎ.సి. డైరెక్టర్ ఎస్.నరసింహచారి, బి.వెంకట్రామరెడ్డి, మామిడాల ఇస్తారి పాల్గొన్నారు.

# రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయం బీఆర్ఎస్ నాయకుడు రవికుమార్



కోటగిరి, ఫిబ్రవరి 7 : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్ల కాలంలో తెలంగాణ ప్రజలు విసుగెత్తిపోయారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వమని చేతల ప్రభుత్వం కాదని వచ్చి రెండేళ్లలో కేసీఆర్ కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ కోటగిరి మండల నాయకులు తెల్ల రవికుమార్ అన్నారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణం మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సభకు కోటగిరి మండలం నుండి బైక్ ర్యాలీతో శనివారం తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా తేళ్ల రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిచ్చిందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీకి విశేష స్పందన వస్తుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. బహిరంగ సభకు తరలిన వెళ్లిన వారిలో కప్ప సంతోష్, గంగా ప్రసాద్ గౌడ్, శంకర్ గౌడ్, జలాల్, దేవేందర్, ఏత్తొండ మాజీ ఎంపిటిసి ఫారూఖ్దితరులు ఉన్నారు.

# నగరపాలక సంస్థలుగా మల్కాజిగిరి, సైబరాబాద్ - గ్రేటర్‌లో 6 కొత్త జోన్లు

హైదరాబాద్: 300 డివిజన్లతో దేశంలోనే అతి పెద్ద మహానగరంగా విస్తరించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్?(జీహెచ్ఎంసీ)ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 10వ తేదీన మూడు కార్పొరేషన్లుగా విభజించనుంది. ఈ నేపథ్యంలోనే ఆయా కార్పొరేషన్లు ఏ విధంగా ఏర్పాటు కానున్నాయి? వాటి పేర్లు ఏంటి? ఎంత జనాభాతో ఏర్పాటు కాబోతున్నాయనే ప్రశ్నలు హైదరాబాద్? నగరవాసుల్లో తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. అదే సమయంలో ప్రస్తుత కార్పొరేటర్ల పదవీకాలం పూర్తవనుండటంతో తర్వాత నగర పాలన ఏ విధంగా ఉండనుందనేటువంటి చర్చ ప్రస్తుతం జరుగుతోంది. 17 ఏళ్ల తర్వాత ప్రత్యేక అధికారి పాలన : భాగ్యనగరంలో? 17 ఏళ్ల తర్వాత స్పెషల్ ఆఫీసర్ పాలన రాబోతుంది. పాలకమండలి లేనప్పుడు మేయర్‌కు సమాన హోదాలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ప్రత్యేక అధికారులను నియమించి పరిపాలనను నిర్వర్తిస్తుంది. చివరి సారిగా 2008 సెప్టెంబరు 4వ తేదీ నుంచి 2009 డిసెంబరు 4వ తేదీ వరకు ఎస్.పి.సింగ్ కమిషనర్, ప్రత్యేక అధికారి హోదాలో జీహెచ్ఎంసీ పరిపాలన బాధ్యతలను చేపట్టారు. ఆయనకు ముందు అంటే 12 మున్సిపాలిటీలను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేసి జీహెచ్ఎంసీని ఏర్పాటు చేసినప్పుడు గ్రేటర్ హైదరాబాద్ మొట్టమొదటి కమిషనర్, స్పెషల్ ఆఫీసర్?గా సి.వి.ఎస్.కె.శర్మ నియామకం అయ్యారు. ఆయన 2007 ఏప్రిల్ 16వ తేదీ నుంచి 2008 సెప్టెంబరు 4వ తేదీ వరకు పని చేశారు. జనాభా 1.34 కోట్లు : పాత జీహెచ్ఎంసీలో రమారమి కోటి మంది జనాభా ఉండేది. పాత గ్రేటర్ హైదరాబాద్‌తో పోలిస్తే ఆయా స్థానిక సంస్థలు రెట్టింపు విస్తీర్ణంలో ఉన్నాయి. జనాభా మాత్రం 30లక్షలే. వాటి పరిధిలో 47 డివిజన్లు ఏర్పాటయ్యాయి.

# సీమ ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదు



**రామగిరి(అనంతపురం):** రాయలసీమ ప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మండలంలోని కుంటిమద్ది చెరువును శుక్రవారం ఆమె పరిశీలించి, గంగపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాయలసీమకు ఏదో ద్రోహం జరిగిపోయిందని ఊగిపోతున్న వైసీపీ నాయకులకు కళ్లముందే హంద్రీనీవా నీరు పారుతున్న దృశ్యాలు కనిపించలేదా అని ప్రశ్నించారు. కరువుతో అల్లాడుతున్న అనంతపురం జిల్లాకు ప్రస్తుతం 40 టీఎంసీల మేర నీరు వస్తోందంటే అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపే కారణమన్నారు.గత ఐదేళ్లలో సీమకు నీరందించే ప్రాజెక్టులపై వైసీపీ ప్రభుత్వం ఎంత ఖర్చుచేసిందో చెప్పగలరా అని నిలదీశారు. హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల పథకమే అందుకు నిదర్శనమన్నారు. టీడీపీ హయాంలో రూ.804 కోట్లతో రెండు రిజర్వాయర్ల నిర్మాణంతోపాటు పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు ప్రారంభమయ్యాయన్నారు. కొంతవరకు భూసేకరణతోపాటు 30 శాతం కాలువ పనులు చేశారన్నారు. తరువాత వైసీపీ హయాంలోఓ ఏం పనులు చేశారో చెప్పాలంటూ నిలదఉన్నవి రద్దు చేసి.. కొత్తవి తెస్తామని ప్రగల్భాలు పలికి.. ఆఖరుకు చేసింది ఏమీలేదన్నారు. అనుమతులు లేకుండానే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రారంభించి, రూ.900 కోట్లు కొల్లగొట్టారన్నారు. వాస్తవంగా ఈ ప్రాజెక్టుకు అనుమతులు లేనికారణంగా 2020లోనే ఆపేశారన్నారు. కూటమి ప్రభుత్వం 19 నెలల్లోనే రూ.8వేల కోట్లు సీమ ప్రాజెక్టులకు ఖర్చు చేసిందన్నారు. వైసీపీ నేతలు ఉనికి కాపాడుకునేందుకే మాట్లాడుతున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో ఉద్యోగాల పేరుతో లక్షల్లో కుచ్చుటోపీ



**విశాఖపట్నం, ఫిబ్రవరి 7 :** పోలీస్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి అమాయకుల నుంచి చెల్లుబోయిన లోచన కుమార్ అనే వ్యక్తి నకిలీ డీఎస్పీ వేషంలో లక్షల రూపాయల వసూళ్లకు పాల్పడ్డాడు. ఈ వ్యవహారం ప్రస్తుతం.. విశాఖ నగరంలో సంచలనం సృష్టిస్తోంది. 2019 నుంచి 2026 వరకు తాను డీఎస్పీ, ఎస్పీ అని చెబుతూ పలు మోసాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై విశాఖ పోలీసులు సీరియస్‌గా దర్యాప్తు చేపట్టారు. నెల్లూరు డీటీసీ(డిస్టిక్ ట్రైనింగ్ సెంటర్)లో గెస్ట్ ఫ్యాకల్టీగా వెళ్లిన నకిలీ డీఎస్పీ.. పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు.ఫేక్ ప్రచారాలు.నెల్లూరులో దొరికిన నకిలీ డీఎస్పీని విశాఖపట్నానికి తీసుకువచ్చారు పోలీసులు. గ్రూప్ 1 పరీక్షల్లో సత్తా చాటినట్లు లోచన కుమార్ పలు పత్రికల్లో ఫేక్ ప్రచారాలు చేశాడు. అతడిపై విశాఖ సిటీ పరిధిలోని ఎయిర్‌పోర్ట్ పీఎస్‌లో రెండు కేసులు, ఎంవీపీ పీఎస్, మల్కాపురం పీఎస్, ఫోర్త్ టౌన్ పీఎస్‌లలో చీటింగ్, ఎక్స్‌టార్షన్, జాబ్ ఫ్రాడ్ వంటి కేసులపై ఎఫ్ఐఆర్ నమోదయ్యాయి. సివిక్ సెంటర్ ఐఏఎస్ అకాడమీలో శిక్షణ తీసుకున్నట్లు సోషల్ మీడియాలో బిల్డప్ ప్రచారాలకు దిగాడు. లోచన కుమార్ మోసాలపై విశాఖపట్నం పోలీసులు విచారణ చేపట్టారు.నగర పోలీసుల ప్రత్యేక దర్యాప్తు.నకిలీ డీఎస్పీ లోచన కుమార్ మోసాలపై విశాఖపట్నం నగర పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇతనికి సహకరించిన వ్యక్తులు ఇంక ఎవరైనా ఉన్నారా? నగదు లావాదేవీలు ఎవరెవరి ఖాతాల్లోకి వెళ్లాయి.? ఇతర జిల్లాల్లోనూ ఇలాంటి కేసులు ఏమైనా ఉన్నాయా.? అనే కోణాల్లో పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్నట్లు సమాచారం.అభ్యర్థులకు పోలీసుల సూచనలు.ఈ కేసు నేపథ్యంలో పోలీసులు అభ్యర్థులకు ముఖ్య సూచనలు చేస్తున్నారు. పోలీస్, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ఎవరు డబ్బులు అడిగినా వెంటనే అప్రమత్తంగా ఉండాలని, అధికారిక నోటిఫికేషన్లు, నియామక ప్రక్రియల ద్వారానే ఉద్యోగాలు వస్తాయని పోలీసులు గుర్తు చేశారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు ఉద్యోగాలిప్పిస్తామని చెప్పి డబ్బులడిగితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

# పోలీసుల సూచనలు బేఖాతరు జోగి రమేష్‌పై నాన్ బెయిలబుల్ కేసు



**ఎన్టీఆర్ జిల్లా, ఫిబ్రవరి 7:** వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి జోగి రమేష్‌పై నాన్ బెయిలబుల్ కేసు నమోదైంది. ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవి వర్మ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇటీవల ఇబ్రహీంపట్నంలో పర్యటించిన సందర్భంగా జోగి రమేష్ ఆధ్వర్యంలో.. వైసీపీ నేతలు బైక్ ర్యాలీ, భారీ జనసమీకరణ చేపట్టారు. ఈ కార్యక్రమాల వల్ల పబ్లిక్ న్యూసెన్స్‌కు కారణమయ్యారని, పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.జన సమీకరణ చేయొద్దని అంతకుముందే జోగి రమేష్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ పోలీసుల సూచనలను బేఖాతరు చేస్తూ మాజీ మంత్రి వ్యవహరించారని ఎస్ఐ రవి వర్మ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలోనే జోగి రమేష్‌పై బైక్ ర్యాలీ, పబ్లిక్ న్యూసెన్స్, పోలీసు విధులకు ఆటంకం తీసుకురావడం వంటి ఆరోపణలపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశారు పోలీసులు.

# జగన్ పర్యటనలకు పోలీసుల అనుమతి తీసుకోవడం లేదు




**అమరావతి :**
వైఎస్ జగన్ ఏపీలో పర్యటించటప్పుడు పోలీసుల అనుమతి తీసుకోవడం లేదని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. జగన్ వివిధ జిల్లాల్లో పర్యటించేటప్పుడు పోలీసుల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు. కనీస విచక్షణ లేకుండా ఇష్టాను సారం వెళ్తానంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కాగా, మాజీ మంత్రి జోగి రమేష్ పై పోలీసులు కేసు నమోదు చేశారు.జగన్ పర్యటనలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని ఎస్ రవి వర్మ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా, జగన్ పర్యటన నేపథ్యంలో జన సమీకరణ చేయొద్దని పోలీసులు జగి రమేష్‌కు ముందే నోటీసులు జారీ చేశారు. అయితే పోలీసుల సూచనలు ఉల్లంఘిస్తూ భరీ జన సమీకరణతో బైక్ ర్యాలీ తీయడమే కాకుండా పోలీసుల విధులకు ఆటంకం కలిగింరని అభియోగం మోపుతూ కేసు నమోదు చేశారు.

# నంది అవార్డులపై మంత్రి కందుల దుర్గేశ్ కీలక ప్రకటన



**రాజమండ్రి, ఫిబ్రవరి 7 :** నంది అవార్డులపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ కీలక ప్రకటన చేశారు. నంది నాటకోత్సవాలు, అవార్డులపై కార్యాచరణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడామని తెలిపారు. రెండు, మూడు నెలల్లోనే నంది అవార్డులు ప్రదానం చేస్తామని స్పష్టం చేశారాయన. ఫిలిం టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. శనివారం రాజమండ్రిలో మంత్రి కందుల దుర్గేశ్ పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అందుబాటులోకి సీ ప్లేన్ టూరిజం..కొత్త టూరిజం పాలసీ ద్వారా ఏపీలో 4,373 హోటల్స్‌లో రూమ్‌లు ఏర్పాటు చేశామని మంత్రి దుర్గేశ్ పేర్కొన్నారు. రూ.428 కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని వివరించారు. ఈ ఏడాది నుంచి సీ ప్లేన్ టూరిజాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. 7 యాంకర్ హబ్‌లు ఏర్పాటు చేశామన్న ఆయన.. రూ.115 కోట్లతో హరిత హోటల్స్‌ను ఆధునికీకరించామని వెల్లడించారు. పురాతన మండువా ఇళ్లను.. హోంస్టేలుగా అభివృద్ధి చేస్తామన్నారు.వైభవంగా గోదావరి పుష్కరాలు..ఏపీలో ఉన్న 21 పుణ్యక్షేత్రాల్లో టెంట్‌హౌస్‌లు ఏర్పాటు చేస్తామని మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. ఏపీలో 21 హౌస్‌బోట్లు అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు. ఈ ఏడాది జూన్ 26 నుంచి జులై 7 వరకు గోదావరి పుష్కరాలని అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ పుష్కరాల్లో తొక్కిసలాట ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. సూర్యరాయ ఆంధ్ర నిఘంటువును తిరిగి ముద్రించేందుకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. అంతర్జాతీయ పర్యాటక డెస్క్‌ను ఏర్పాటు చేస్తామన్న దుర్గేశ్.. వెల్‌నెస్ సెంటర్లను సముద్ర తీర ప్రాంతంలో ఏర్పాటుచేసి పర్యాటక భవన్‌ను అమరావతిలో ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో పర్యాటక నాశనం చేశారని ఆరోపించారు. జగన్ హయాంలో కళాకారులను ఒగా చూశారని మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం



**నంద్యాల, ఫిబ్రవరి 7:** శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో(ఆదివారం) నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు సీఎం చంద్రబాబును( ఆహ్వానించారు ఆలయ అధికారులు. శనివారం సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ ఛైర్మన్ రమేశ్ నాయుడు, ఈవో శ్రీనివాసరావులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను ఆయనకు అందజేశారు అర్చక స్వాములు.నుంచి బ్రహ్మోత్సవాలు. .శ్రీశైలంలో ఫిబ్రవరి 8) నుంచి ఈనెల 18 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు 11 రోజుల పాటు ఘనంగా జరగనున్నాయి. గతేడాది కంటే ఈ సంవత్సరం ఎక్కువ మంది భక్తులు తరలివచ్చే అవకాశముందని ఆలయ అధికారులు అంచనా వేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపటారు. ఈ నెల 13 నుంచి నాలుగు రోజుల పాటు ప్రతి భక్తునికి ఉచితంగా లడ్డూ ప్రసాదం అందించనున్నట్లు ఈవో తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మొత్తం 40 లక్షల లడ్డూ ప్రసాదాలు తయారు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఈనెల 14, 15న టోల్ గేట్ల వద్ద టోల్ ఫీజు లేకుండా వాహనాలను అనుమతిస్తున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా.. రోజుకు మూడు స్లాట్లలో మాత్రమే వీఐపీ దర్శనాలకు అనుమతిస్తామని తెలిపారు. భక్తుల రద్దీ కారణంగా రేపటి నుంచి 20వ తేదీ వరకు మల్లికార్జున స్వామివారి స్పర్శ దర్శనం నిలిపివేస్తున్నట్లు ఈవో శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# కల్తీ నెయ్యి కేసులో క్లీన్చిట్ ఎవరిచ్చారు జగన్‌కు కేంద్ర మంత్రి సూటిప్రశ్న



**తిరుపతి, ఫిబ్రవరి 7:** టీటీడీ కల్తీ నెయ్యి కేసులో బీజేపీ సరిగ్గా స్పందించటం లేదని చెప్పటం సరికాదని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ(అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నేతల్లా తాము అమ్మనా బూతులు తిట్టాలా అని ప్రశ్నించారు. కల్తీ నెయ్యి విషయంలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయని ఆయన ఆరోపించారు. భోలేబాబాకు అసలు పాల ఉత్పత్తి లేదని, పాలు సేకరించలేదని, డెయిరీ లేదని.. కానీ సింథటిక్ నెయ్యి చేశారని విమర్శించారు. జగన్ క్లీన్‌చిట్ ఇచ్చినట్లు చెప్తున్నారని.. కానీ ఎవరిచ్చారో చూపించాలని కేంద్ర మంత్రి సవాల్ విసిరారు.వారికి శిక్ష తప్పదు.టీటీడీలో టెండర్ల నిబంధనలలో పెద్దఎత్తున మార్పులు చేశారని శ్రీనివాస వర్మ ఆరోపించారు. ఆ నెయ్యితోనే స్వామి వారికి దీపం పెడతారని, హారతి ఇస్తారని.. అలాంటి నెయ్యిని కల్తీ చేశారని ఆయన అన్నారు. 2022లోనే రిపోర్ట్ ఇస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అర్హత లేనివారికి ఎలా నెయ్యి కాంట్రాక్టు ఇస్తారని నిలదీశారు. ఒక లీటరు పాలు కూడా సేకరించని వారికి నిబంధనలను మార్చేసి ఎలా కాంట్రాక్ట్ ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతువుల కొవ్వు కలిసిందని ఎన్డీడీబీ రిపోర్ట్ ద్వారా బయట పడిందన్నారు. సిట్ తుది నివేదికలో ఆ రిపోర్టును ట్యాంపరింగ్ చేసి ఉంటే అలాచేసిన వారికి శిక్ష తప్పదని మంత్రి శ్రీనివాస వర్మ హెచ్చరించారు. సంపూర్ణ సహకారం.దేశంలో ఎక్కడ చూసినా హైవేలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి తెలిపారు. కొత్తగా 7 హైస్పీడ్ కారిడార్‌లను కేంద్రం ప్రకటించిందని, ఏపీ నుంచి 3 కారిడార్‌లు ఏర్పాటు కానున్నాయని చెప్పారు. పోలవరం పూర్తి చేసేందుకు కేంద్రం పూర్తి సహాయ సహకారాలు అందిస్తోందని ఆయన హామీ ఇచ్చారు. బడ్జెట్‌పై అసత్య ప్రచారా న్ని వైసీపీ నేతలు చేస్తున్నారని విమర్శించారు. కోకో జీడిపప్పు, కొబ్బరి ఉత్పత్తులకు బడ్జెట్‌లో ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించామని తెలిపారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం ఎప్పుడూ ముందుంటుందని శ్రీనివాస వర్మ స్పష్టం చేశారు.

# అమరావతిలో క్వాంటమ్ వ్యాలీకి శంకుస్థాపన




**అమరావతి, ఫిబ్రవరి 7:** ఏపీ రాజధాని అమరావతి.. ప్రపంచస్థాయి క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా రూపుదిద్దుకునే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చరిత్రాత్మక ముందడుగు వేశారు. శనివారం తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి పునాదిరాయి పడింది. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రపంచ క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' ప్రాజెక్ట్ రాష్ట్రానికి, దేశానికి మైలురాయిగా నిలవనుంది. భారతదేశంలోనే మొదటి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌కు అమరావతి వేదిక కానుంది.క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సార్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ఫైనాన్స్ వంటి కీలక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలు, ఉత్పత్తులు, నైపుణ్యాభివృద్ధికి ఇక్కడ విస్తృత అవకాశాలు ఉంటాయి. ప్రపంచంలోనే అత్యాధునిక క్వాంటమ్ హబ్‌ల సరసన అమరావతిని నిలబెట్టాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టును రూపొందించారు. ఈ వ్యాలీ ఏర్పాటుతో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, గ్లోబల్ టెక్ సంస్థల పెట్టుబడులు, స్టార్టప్ ఎకోసిస్టమ్ విస్తరణ, లక్షలాది మంది యువతకు అధునాతన నైపుణ్య శిక్షణ అందుబాటులోకి వస్తాయి. ఆగస్టు నాటికి భవన నిర్మాణం పూర్తిచేసి, డిసెంబర్‌లోపు క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.క్వాంటమ్ టెక్నాలజీ ద్వారా సామాన్యుడి జీవితంలో గణనీయమైన మార్పులు వస్తాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. దీంతో ఫార్మా రంగంలో పరిశోధనలు వేగవంతం కానున్నాయి. వ్యవసాయంలో వాతావరణ అంచనాలు, నీటి వినియోగం, దిగుబడి అంచనాలు కచ్చితంగా ఉండటం, బ్యాంకింగ్ డిజిటల్ లావాదేవీల భద్రత పెరగడం వంటి అనేక ప్రయోజనాలు లభించనున్నాయి. అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రపంచంలోని బోస్టన్, సింగపూర్, షాంఘై వంటి క్వాంటమ్ కేంద్రాలతో సమానంగా నిలవనుంది. భవిష్యత్తులో అమరావతి.. క్వాంటమ్ కంప్యూటర్ల తయారీకి ప్రపంచ కేంద్రంగా మారనుందని ప్రభుత్వ వర్గాలు ధీమా వ్యక్తం చేశాయి. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో క్వాంటమ్ కంప్యూటర్ సెంటర్‌ను ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది.క్వాంటమ్ వ్యాలీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సహా ఏపీ మంత్రులు నారా లోకేశ్, నారాయణ, కందుల దుర్గేశ్, తాడికొండ ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమాజానికి ఉపయోగపడేలా విద్యార్థులు ఎదగాలి: వెంకయ్యనాయుడు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 7:** పెందుర్తిలోని బాలాజీ హై ఫీల్డ్స్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యాసంస్థల్లో పిల్లలకు విద్యతో పాటు సంస్కారాన్ని కూడా నేర్పించాలని అన్నారు. పిల్లలను సంస్కార వంతులుగా తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలపై ఉందన్నారు. చదువు అంటే కేవలం ఉద్యోగం సంపాదించడమే కాదని, సమాజానికి ఉపయోగపడే మంచి వ్యక్తులుగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. అభివృద్ధి అంటే భవనాలు కట్టడం మాత్రమే కాదని, ప్రకృతిని కాపాడుకునే బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం.. భారతదేశమని అన్నారు వెంకయ్యనాయుడు. పిల్లలను సంస్కారవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలపై ఉందని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. సమాజానికి ఉపయోగపడే మంచి వ్యక్తులుగా విద్యార్థులు ఎదగాలని సూచించారుఈ మధ్యకాలంలో కొంతమంది నాయకులు విర్రవీగుతూ బూతులు తిడుతున్నారని విమర్శించారు. అలాంటి వారికి ప్రజలు పోలింగ్ బూత్‌లోనే తగిన సమాధానం చెప్పాలన్నారు. రాజకీయ నాయకులకు బూతులు మాట్లాడటం ఒక ఫ్యాషన్‌లా మారిపోయిందని మండిపడ్డారు. ఎంత ఎక్కువ బూతులు మాట్లాడితే అంత పబ్లిసిటీ వస్తుందని కొందరు భావిస్తున్నారని విమర్శించారు. రాజకీయ నాయకులు అందరికీ ఆదర్శంగా ఉండాలని మాజీ ఉపరాష్ట్రపతి సూచించారు.ఈ కార్యక్రమంలో పెందుర్తి శాసనసభ్యులు కంచికల రమేశ్ బాబు, విశాఖపట్నం మేయర్ పీల శ్రీనివాస్‌లతో పాల్గొన్నారు. ఇందులో భాగంగా స్కూల్ పిల్లలతో కొంతసేపు సరదాగా మాట్లాడిన మాజీ ఉపరాష్ట్రపతి.. ఆ తర్వాత స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.

# టీ20 వరల్డ్ కప్‌లో పాకిస్తాన్ బోణీ నెదర్లాండ్స్‌పై ఘనవిజయం




కొలంబోలో జరిగిన టీ20 వరల్డ్ కప్ 2026 తొలి మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌పై పాకిస్తాన్ అద్భుత విజయం సాధించింది. ఆఖరి ఓవర్ వరకు అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో పాక్ 3 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఒకానొక దశలో నెదర్లాండ్స్ విజయం ఖాయమని భావించినా, పాక్ ఆల్ రౌండర్ ఫహీమ్ అష్రఫ్ విధ్వంసకర బ్యాటింగ్‌తో సీన్ మొత్తం రివర్స్ చేశాడు. 19వ ఓవర్‌లో ఏకంగా 24 పరుగులు పిండుకుని పాకిస్తాన్‌ను గెలుపు ముంగిట నిలబెట్టాడు.తొలుత బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ జట్టు 19.5 ఓవర్లలో 147 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్ మైఖేల్ లెవిట్ (24), కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ (37) రాణించడంతో నెదర్లాండ్స్ ఒక దశలో పటిష్టంగా కనిపించింది. అయితే పాక్ బౌలర్ సల్మాన్ మీర్జా (3/24) అద్భుతమైన స్పెల్‌తో నెదర్లాండ్స్ ఇన్నింగ్స్‌ను దెబ్బతీశాడు. అబ్రార్ అహ్మద్, సామ్ అయూబ్, మొహమ్మద్ నవాజ్ తలో రెండు వికెట్లు తీసి నెదర్లాండ్స్ భారీ స్కోరు చేయకుండా అడ్డుకున్నారు. చివరి 20 పరుగుల వ్యవధిలోనే డచ్ టీమ్ 6 వికెట్లు కోల్పోవడం గమనార్హం.148 పరుగుల లక్ష్య ఛేదనలో పాకిస్తాన్ మొదట్లో తడబడింది. బాబర్ ఆజం (15), సామ్ అయూబ్ (24) త్వరగానే పెవిలియన్ చేరారు. సాహిబ్జాదా ఫర్హాన్ (47) పోరాడినా, మధ్యలో వరుసగా వికెట్లు పడటంతో పాక్ 114 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. చివరి 12 బంతుల్లో 29 పరుగులు చేయాల్సిన స్థితిలో ఫహీమ్ అష్రఫ్ (11 బంతుల్లో 29) చెలరేగిపోయాడు. లోగాన్ వాన్ బీక్ వేసిన 19వ ఓవర్‌లో మూడు సిక్సర్లు, ఒక ఫోర్‌తో ఏకంగా 24 పరుగులు బాది మ్యాచ్‌ను పాక్ వైపు తిప్పేశాడు. ఆఖరి ఓవర్‌లో పాక్ 19.3 ఓవర్లకే లక్ష్యాన్ని విజయం సాధించింది.

# ప్రపంచ కప్ విజేత యువ భారత్‌కు బీసీసీఐ భారీ నజరానా




అండర్-19 ప్రపంచకప్-2026 విశ్వవిజేతగా యువ భారత్ నిలిచిన సంగతి తెలిసిందే. ఈ ఐసీసీ టైటిల్ ను సొంతం చేసుకున్న టీమిండియాకు బీసీసీఐ భారీ నజరానా ప్రకటించింది. ప్రపంచ కప్ గెలిచిన యువ భారత క్రికెట్ బృందానికి రూ.7.50 కోట్లు బహుమతి ఇస్తున్నట్లు బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు. నిన్న(శుక్రవారం) హరారే వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ( 100 పరుగుల తేడాతో విజయం సాధించింది. యువ హిట్టర్ వైభవ్ సూర్యవంశీ ఈ మ్యాచ్లో 175 పరుగులతో భారత్ విశ్వవిజేతగా నిలవడంలో కీలకపాత్ర పోషించాడు.శనివారం ఓ వార్త సంస్థతో బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. అండర్-19 వరల్డ్ కప్‌లో యువ భారత్ విజయంపై యావత్ దేశం, బీసీసీఐ గర్వంగా ఉందన్నారు. ఫైనల్‌లో భారత జట్టు ఇంగ్లాండ్ జట్టును ఓడించారని, ఒక్క మ్యాచ్‌లో కూడా ఓడిపోకుండా ప్రపంచ కప్‌ను సొంతం చేసుకున్న వారి ప్రదర్శన అద్భుతమని ఆయన కొనియాడారు. బీసీసీఐ భారత జట్టుకు రూ.7.50 కోట్ల నగదు బహుమతి ప్రకటిస్తోందని దేవ్‌జిత్ సైకియా అన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోదీ సైతం విజేతలకు అభినందించిన తెలిపారు. 'భారత క్రికెట్ ప్రకాశిస్తోంది. మన అండర్-19 జట్టు వరల్డ్‌కప్ గెలవడం గర్వకారణం. మన జట్టు అద్భుతంగా ఆడింది. చక్కటి నైపుణ్యాలను ప్రదర్శించింది. ఈ విజయం, వారి పోరాట పటిమ ఎంతోమందిలో స్ఫూర్తిని నింపింది. మన క్రికెటర్లకు నా అభినందనలు' అని ప్రధాని యువ భారత జట్టును

# రాసిపెట్టుకోండి.. మనకు కప్పు తెచ్చేది ఆ ఇద్దరు మొనగాళ్లే




ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026 ఫిబ్రవరి 7 నుంచి మొదలుకానుంది. ఇందులో భాగంగా తొలి మ్యాచ్‌లో అమెరికాతో భారత్ తలపడేందుకు సన్నద్ధమైంది. ఈ మెగా టోర్నీ కోసం భారత జట్టుతో సహా అన్ని దేశాలు తమ సన్నాహాలలో బిజీగా మారిపోయాయి. ఇప్పటికే రెండుసార్లు ట్రోఫీని ముద్దాడిన భారత జట్టు మూడోసారి ట్రోఫీని దక్కించుకునేందుకు ఫుల్‌గా ప్రిపేర్ అయింది. గత ప్రపంచకప్ లో ఆడిన రోహిత్, కోహ్లీలు ఈ ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సునీల్ గవాస్కర్ ఈ ప్రపంచ కప్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ స్థానంలో ఓ ఇద్దరు ఆటగాళ్లను చేర్చారు. గవాస్కర్ ప్రకటించిన లిస్ట్ లో ఎవరున్నారో ఓసారి చూద్దాం..సునీల్ గవాస్కర్ ఏమన్నారంటే..2024 ఐసీసీ టీ20 ప్రపంచ కప్ తర్వాత, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ ఇద్దరు దిగ్గజాలకు ప్రత్యామ్నాయంగా చాలామందిని అనుకున్నారు. కానీ తాజాగా ఈ ఇద్దరు ఆటగాళ్ళు టీమిండియాలో రోహిత్, కోహ్లీ స్థానంలో శాశ్వతంగా స్థిరపడ్డారు.ఈ క్రమంలో సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ.. ఇలాంటి ఆటగాళ్లను భర్తీ చేయడం అంత సులభం కాదు. వీరికి ప్రత్యామ్యాయలను పరిశీలిస్తే, రోహిత్ శర్మ స్థానంలో అభిషేక్ శర్మ, విరాట్ కోహ్లీ స్థానంలో ఇషాన్ కిషన్ సరిగ్గా సెట్ అవుతారు. రవీంద్ర జడేజా స్థానంలో అక్షర్ పటేల్ వచ్చాడు. ఈ ఆటగాళ్ళు భిన్నంగా ఉండవచ్చు, కానీ వారి ప్రదర్శన ఆధారంగా, ఈ దిగ్గజాలకు బెస్ట్ ప్రత్యామ్నాయాలుగా నిరూపితమయ్యారు. మన అభిమానులు ఖచ్చితంగా ఆ ముగ్గురు గొప్ప ఆటగాళ్లను మిస్ అవుతారు. కానీ వారిని ఈ ముగ్గురిలో చూస్తే మిస్ అవుతారని నేను అనుకోను' అంటూ చెప్పుకొచ్చాడు.రోహిత్, విరాట్ లేకపోయినా టీ20ల్లో టీమిండియా నంబర్ వన్ స్థానంలోనే.2024 టీ20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టీ20 ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించడం గమనార్హం. రవీంద్ర జడేజా కూడా టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు. అయితే, ఈ ముగ్గురు అనుభవజ్ఞులు లేకపోయినా, టీమిండియా ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానంలో ఉంది. 2026లో వరుసగా రెండో టైటిల్‌ను గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఫిబ్రవరి 7న జరిగే తొలి మ్యాచ్‌లో టీమిండియా అమెరికాతో తలపడనుంది.

# గృహ కొనుగోలుదారులకు శుభవార్త ఆర్బీఐ పెద్ద నిర్ణయం.




ప్రతి ఒక్కరూ తమ సొంత ఇల్లు కావాలని కోరుకుంటారు. ప్రతి ఒక్కరూ తమ సొంత ఇల్లు కావాలని కలలు కంటారు. అయితే, ప్రస్తుతం ఇళ్ల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో సొంత ఇల్లు కొనడం అంత తేలికైన పని కాదు. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ బ్యాంకుల నుండి వాయిదాలు తీసుకొని ఇల్లు కొని కొన్ని సంవత్సరాలు వాయిదాలు చెల్లిస్తారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, పెరుగుతున్న వడ్డీ రేట్ల కారణంగా చాలా మంది ఇల్లు కొనడానికి ముందు 100 సార్లు ఆలోచిస్తారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి వచ్చిన వార్తలు చాలా మందికి గొప్ప ఉపశమనం కలిగించాయి. ఇటీవల ఆర్‌బిఐ రెపో రేటును 5.25 శాతం వద్ద ఉంచాలని చాలా పెద్ద నిర్ణయం తీసుకుంది. మీరు గృహ రుణం తీసుకోవాలని ఆలోచిస్తుంటే ఇది మీకు ఆనందమే. దీనితో పాటు, ఈఎంఐ చెల్లించడంలో కూడా ఉపశమనం ఉంది.రెపో రేటు పెరిగినప్పుడు బ్యాంకు రుణాలు ఖరీదైనవి అవుతాయి. ఇది సామాన్య పౌరుల జేబులపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. కానీ ఈసారి ఆర్‌బిఐ ఈ నియమానికి ఎటువంటి మార్పులు చేయకపోవడంతో ఉపశమనం లభించింది. ఇది సామాన్య ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చింది. బిల్డర్లపై అదనపు వడ్డీ భారం పడదు. అందుకే వారు ఇళ్ల ధరలను అకస్మాత్తుగా పెంచరు.ద్రవ్య విధాన కమిటీ నిర్ణయం ఖచ్చితంగా విశ్వాసాన్ని పెంచిందని నిపుణులు చెబుతున్నారు. ఇది మాత్రమే కాదు, ట్రెహాన్ ఐరిస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమన్ ట్రెహాన్ దీనిపై మాట్లాడుతూ, ఇది చాలా ఆచరణాత్మక సమస్య అని అన్నారు. వడ్డీ రేట్లలో స్థిరత్వంతో, కొనుగోలుదారులు తమ జువీ× లను మెరుగ్గా ప్లాన్ చేసుకోవచ్చు.వందేభారత్ ఎక్కేలోపు డోర్లు క్లోజ్ అయ్యాయా? అప్పుడేం చేయాలంటే..అలాగే దీనిపై ట్రెహాన్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ శరాన్ష్ ట్రెహాన్ మాట్లాడుతూ, ఆర్‌బిఐ తీసుకున్న ఈ నిర్ణయం మార్కెట్‌లో స్థిరత్వాన్ని తీసుకురాగలదని అన్నారు. వడ్డీ రేట్లు స్థిరంగా ఉన్నప్పుడు గృహ రుణాల ఈఎంఐని సరిగ్గా, ఖచ్చితంగా అంచనా వేయడం సులభం అవుతుంది. ఈ నిర్ణయం పెట్టుబడులను స్థిరీకరించడంలో కూడా సహాయపడుతుందన్నారు.ప్రాథమికంగా గృహ కొనుగోలు మాత్రమే కాదు, రియల్ ఎస్టేట్ రంగం కూడా ఈ నిర్ణయాన్ని ప్రత్యక్ష బూస్టర్ డోస్‌గా చూస్తోంది. బ్రహ్మ గ్రూప్‌కు చెందిన ఆశిష్ శర్మ మాట్లాడుతూ.. "ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, వృద్ధిని ప్రోత్సహించడం మధ్య ఆర్‌బిఐ ఖచ్చితంగా మంచి సమతుల్యతను సాధించిందని అన్నారు. రెపో రేటును 5.25 శాతం వద్ద ఉంచడం వల్ల మార్కెట్‌కు స్పష్టమైన చిత్రం లభిస్తుందన్నారు.గంగా రియాల్టీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నీరజ్ కె. మిశ్రా ఈ నిర్ణయం గృహ మార్కెట్‌కు భరోసానిస్తుందని అన్నారు. ఈ స్థిరత్వం కొనుగోలుదారులలో భయాలను తగ్గిస్తుందని, వారు సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకునేలా చేస్తుందని ఆయన అన్నారు. మధ్యతరగతి, ప్రీమియం గృహ రంగాలకు ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు.

# ఫాస్ట్‌గా అమ్ముడవుతున్న ఫాస్టాగ్ యాన్యువల్ పాస్! ఆరంభించిన 6 నెలల్లోనే




ఫాస్టాగ్ యాన్యువల్ పాస్ ప్రారంభించిన ఆరు నెలల్లోనే 5 మిలియన్ల వినియోగదారులను అధిగమించింది. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం చండీగఢ్, ఢిల్లీ పాస్ వినియోగంలో ముందంజలో ఉన్నాయి. 2025 ఆగస్టు 15న ప్రారంభించినప్పటి నుండి యాన్యువల్ పాస్ ఇప్పటికే సుమారు 265.5 మిలియన్ల టోల్ లావాదేవీలను ప్రాసెస్ చేసింది. జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలలో ప్రైవేట్ వాహన డ్రైవర్లు దీనిని వేగంగా స్వీకరించడాన్ని ఇది స్పష్టంగా చూపిస్తుంది. స్థిర టోల్ ఛార్జీలు, టోల్ ప్లాజాలలో గడిపే సమయం తగ్గడం వల్ల ప్రజలు ఈ పాస్‌ను ఇష్టపడుతున్నారు.మంత్రిత్వ శాఖ ప్రకారం జాతీయ రహదారి నెట్‌వర్క్‌లోని అన్ని కార్ లావాదేవీలలో దాదాపు 28 శాతం ఇప్పుడు ఖీూూఖుస్త్ర యాన్యువల్ పాస్‌లను ఉపయోగిస్తున్నాయి. ఇది సాధారణ హైవే వినియోగదారులు దీర్ఘకాలిక ప్రీపెయిడ్ టోల్ ఎంపికకు ఎక్కువగా మారుతున్నారని సూచిస్తుంది. రాష్ట్రాల వారీగా డేటాలో దేశవ్యాప్తంగా మొత్తం వార్షిక పాస్ లావాదేవీలలో చండీగఢ్ 14 శాతం వాటాతో ముందంజలో ఉంది. దీని తర్వాత తమిళనాడు 12.3 శాతం, ఢిల్లీ 11.5 శాతంతో ఉన్నాయి, దీనితో ఢిల్లీ ప్రధాన రెట్లలో ఒకటిగా నిలిచింది. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో టోల్ ప్లాజా స్థాయిలో కూడా వినియోగం ఎక్కువగా ఉంది. బిజ్వాసన్ టోల్ ప్లాజాలో మొత్తం కార్ల ట్రాఫిక్‌లో దాదాపు 57 శాతం యాన్యువల్ పాస్‌లను ఉపయోగిస్తున్నారు. సోనిపట్‌లోని ముండ్కా టోల్ ప్లాజా, జింజోలి టోల్ ప్లాజాలలో, దాదాపు 53 శాతం వాణిజ్యేతర వాహనాలు యాన్యువల్ పాస్‌లను ఉపయోగిస్తున్నాయి.1,150 టోల్ ప్లాలలో చెల్లుబాటుఖీూూఖుస్త్ర యాన్యువల్ పాస్ దేశవ్యాప్తంగా జాతీయ రహదారులు, జాతీయ ఎక్స్‌ప్రెస్‌వేలలో ఉన్న సుమారు 1,150 టోల్ ప్లాజాలలో చెల్లుతుంది. ఈ పాస్ చెల్లుబాటు అయ్యే ఖీూూఖుస్త్ర ఉన్న వాణిజ్యేతర వాహనాల కోసం. దీని వన్-టైమ్ ఖర్చు రూ.3,000, ఒక సంవత్సరం లేదా గరిష్టంగా 200 టోల్ క్రాసింగ్‌ల వరకు చెల్లుతుంది, ఏది ముందు అయితే అది. చెల్లింపు చేసిన రెండు గంటల్లోపు పాస్ యాక్టివేట్ అవుతుంది. వాహనం ప్రస్తుత ఖీూూఖుస్త్రకి లింక్ చేయబడుతుంది. హైవేయాత్ర మొబైల్ యాప్ లేదా చీనాూ× వెబ్‌సైట్ ద్వారా చెల్లింపు చేయవచ్చు.

# మళ్లీ తగ్గిన బంగారం, వెండి ధరలు నేడు తులం ధర ఎంత ఉందో తెలుసా




శనివారం ఉదయం 8గంటల లోపు దేశంలోని వివిధ నగరాలు, పట్టణాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇక్కడ చూద్దాం..

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,55,450 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,42,490 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,79,900ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,700, 22 క్యారెట్ల ధర రూ.1,40,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,74,900గా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,850 క్యారెట్ల ధర రూ.1,41,040 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,74,900గా ఉంది.కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,57,160, 22 క్యారెట్ల ధర రూ.1,44,060 గా ఉంది.వెండి కిలో ధర రూ.2,74,900గా ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,700, 22 క్యారెట్ల ధర రూ.1,40,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.వెండి కిలో ధర రూ.2,74,900గా ఉంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,700, 22 క్యారెట్ల ధర రూ.1,40,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.వెండి కిలో ధర రూ.2,79,900గా ఉంది.విజయవాడలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,700, 22 క్యారెట్ల ధర రూ.1,40,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.వెండి కిలో ధర రూ.2,79,900గా ఉంది.విశాఖపట్నంలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,700, 22 క్యారెట్ల ధర రూ.1,40,890 గా ఉంది. వెండి కిలో ధర రూ.వెండి కిలో ధర రూ.2,79,900గా ఉంది.అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు తగ్గడంతో బంగారం, వెండి ధరలు తగ్గాయి. రెండు దేశాలు అణు ఒప్పందంపై చర్చలు ప్రారంభించనున్నాయి. శుక్రవారం జరిగిన తొలి చర్చలు డాలర్ డిమాండ్‌ను పెంచాయి. సురక్షితమైన పెట్టుబడులుగా బంగారం, వెండికి డిమాండ్‌ను తగ్గించాయి. ఈరోజు మార్కెట్లో ధరలు ఒత్తిడిలో ఉన్నాయి. పైన పేర్కొన్న బంగారం, వెండి ధరలు ఉదయం 8 గంటలలోపు అందిన సమాచారం మేరకు మాత్రమే. ధరలు ప్రతి క్షణం మారవచ్చు. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## మెహర్ రమేష్ ఇంట తీవ్ర విషాదం కన్నీరుమున్నీరవుతోన్న టాలీవుడ్ డైరెక్టర్?



టాలీవుడ్ దర్శకుడు మెహర్ రమేశ్ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది.అతని అత్తమ్మ పద్మావతి కన్నుమూశారు. ఈ విషయాన్ని మెహర్ రమేషే స్వయంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా తన అత్తమ్మని తల్చుకుంటూ బాగా ఎమోషనల్ అయ్యాడీ డైరెక్టర్. ఇన్నాళ్లు అమ్మని తనలో చూసుకున్నానని, ఒకే తేదీన అప్పుడు అమ్మ ఇప్పుడు అత్తమ్మ చనిపోయారంటూ తన అత్తమ్మ ఫొటోలు కూడా సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకున్నాడు. ‘ఇన్నాళ్లు మా అమ్మని తనలో చూసుకున్నాను . మా అత్తమ్మ “పద్మావతి ” శివైక్యం పొందారు. మా అమ్మ వెంకట సుబ్బమ్మ గారు 2003 7వ ఫిబ్రవరి పరమపదించారు సరిగ్గా అదే తేదీ న అత్తమ్మ కి ఆఖరి వీడ్కోలు. మా కుటుంబానికి తీరని లోటు. ఓం శాంతి’ అంటూ తన అత్తమ్మకు నివాళి అర్పించారు మెహర్ రమేష్. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ గా మారింది. దీనిని చూసిన పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు మెహర్ రమేష్ కు సంఘీభావం తెలుపుతున్నారు. అతని అత్తమ్మకు నివాళి అర్పిస్తున్నారు.కాగా కన్నడలో బ్లాక్ బస్టర్ సినిమాలను తెరకెక్కించాడు మెహర్ రమేష్. ఆంధ్రావాలా, ఒక్కడు సినిమాలని రీమేక్ చేసి సాలిడ్ హిట్స్ అందుకున్నాడు. ఆ తర్వాత ఎన్టీఆర్ కంత్రి సినిమాతో టాలీవుడ్ లోకి అడుగు పెట్టాడు. ప్రభాస్ తో బిల్లా లాంటి స్టైలిష్ యాక్షన్ ఎంటర్ టైనర్ ను తెరకెక్కించి ప్రశంసలు అందుకున్నాడు. అయితే ఆ తర్వాత మెహర్ చేసిన సినిమాలన్నీ వరుసగా బోల్తా పడ్డాయి. శక్తి, షాడో, భోళా శంకర్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఫెయిలయ్యాయి. భోళా శంకర్ తర్వాత బయట కూడా పెద్దగా కనిపించడం లేదు మెహర్ రమేష్. అయితే మెగా ఫ్యామిలీకి దగ్గరి బంధువైన డైరెక్టర్ అప్పుడుప్పుడు మెగా హీరోల సినిమా ఈవెంట్లు, ఫంక్షన్లలో కనిపిస్తుంటాడు.

## ఒక్క సినిమాతో యూత్‌లో క్రేజ్, స్టార్ డమ్




టాలీవుడ్ లో ఇప్పుడు ఈ యంగ్ హీరో ఒక సెన్సేషన్. అయితే ఈ క్రేజ్, ఈ స్టార్ డమ్ ఆయనకు ఒక్క రోజులో రాలేదు. ఒకప్పుడు చిన్న చిన్న పాత్రలు చేస్తూ, ఎన్నో అవమానాలను భరిస్తూ, తన సొంత కథలను తానే రాసుకుంటూ ఇండస్ట్రీలో నెట్టుకొచ్చారు. పదేళ్ల నిరీక్షణ తర్వాత ఆయన సృష్టించిన ఒక క్యారెక్టర్ ఇప్పుడు తెలుగు సినిమాలో ఒక ఐకాన్ గా మారిపోయింది. ఈరోజు(ఫిబ్రవరి 7న) పుట్టినరోజు జరుపుకుంటున్న స్టార్? బాయ్? సిద్ధు జొన్నలగడ్డ గురించి ప్రత్యేక కథనం..మెట్రోపాలిటన్ సిటీ హైదరాబాద్ కు చెందిన సిద్ధు జొన్నలగడ్డ ప్రయాణం ఎంతో మంది యువ నటులకు స్ఫూర్తినిస్తుంది. ‘లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్’ వంటి సినిమాల్లో చిన్న పాత్రలతో కెరీర్ మొదలుపెట్టిన ఆయనకు సరైన గుర్తింపు రావడానికి చాలా ఏళ్లు పట్టింది. నటుడిగా రాణించాలనే పట్టుదలతో కేవలం నటనకే పరిమితం కాకుండా కథా చర్చల్లో పాల్గొనడం, డైలాగులు రాయడం వంటివి నేర్చుకున్నారు. ‘గుంటూరు టాకీస్’ సినిమాతో నటుడిగా మంచి మార్కులు కొట్టేసినా, కమర్షియల్ గా పెద్ద హిట్ దక్కలేదు. అయితే తన టైమ్ వస్తుందని నమ్మిన సిద్ధు.. పట్టుదలతో ప్రయత్నిస్తూనే ఉన్నారు.సరికొత్త ట్రెండ్.సిద్ధు జొన్నలగడ్డ కెరీర్‌ను మలుపు తిప్పిన సినిమా ‘డీజే టిల్లు’. ఆ సినిమాలో టిల్లు క్యారెక్టర్ కోసం ఆయన పడ్డ శ్రమ అంతా ఇంతా కాదు. ఆ పాత్ర బాడీ లాంగ్వేజ్ నుంచి, వాడే కాస్ట్యూమ్స్ వరకు ప్రతి విషయంలో ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ముఖ్యంగా ఆ సినిమాకు ఆయన అందించిన డైలాగులు యూత్ లో ఒక రేంజ్ లో వైరల్ అయ్యాయి. “అట్ల ఉంటది మనతోని” అనే డైలాగ్ తెలుగు రాష్ట్రాల్లో ఒక ఊతపదంగా మారిపోయింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించడమే కాకుండా సిద్ధును ఓవర్ నైట్ స్టార్ ని చేసింది.డబుల్ ధమాకా.మొదటి భాగం ఇచ్చిన జోష్ తో వచ్చిన సీక్వెల్ ‘టిల్లు స్క్వేర్’ ఏకంగా రూ. 100 కోట్ల క్లబ్ లో చేరి సిద్ధు రేంజ్ ను మరింత పెంచింది. ఈ సినిమాతో సిద్ధు జొన్నలగడ్డకు ‘స్టార్ బాయ్’ అనే బిరుదు దక్కింది. వరుస విజయాలతో దూసుకుపోతున్న ఈ హీరో.. ఇప్పుడు టాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ యాక్టర్ గా మారిపోయారు. కేవలం యాక్టింగ్ మాత్రమే కాదు, స్క్రీన్ ప్లే లో కూడా ఆయన వేసే ఫింగర్ ప్రింట్స్ సినిమా సక్సెస్ లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. నేటి తరం అభిరుచికి తగ్గట్టుగా సినిమాలు ఎలా తీయాలో సిద్ధుకు బాగా తెలుసని ఇండస్ట్రీ వర్గాలు చెబుతుంటాయి.సిద్ధు జొన్నలగడ్డ పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న కొత్త సినిమాల నుంచి వరుస అప్‌డేట్స్ రాబోతున్నాయి. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో వస్తున్న ‘జాక్’ సినిమా నుంచి ఒక స్పెషల్ గ్లింప్స్ లేదా పోస్టర్ విడుదలయ్యే అవకాశం ఉంది. అలాగే నందిని రెడ్డి దర్శకత్వంలో సిద్ధు ఒక క్రేజీ ప్రాజెక్ట్ చేస్తున్నారు. వీటితో పాటు ‘టిల్లు 3’ గురించి కూడా ఏదైనా అనౌన్స్‌మెంట్ ఉంటుందేమోనని అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు.ప్రస్తుతం సిద్ధు చేతిలో మూడు నాలుగు భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. ఒక సామాన్య యువకుడిగా మొదలై, తన టాలెంట్ తో టాలీవుడ్ స్టార్ బాయ్ గా ఎదిగిన సిద్ధు జొన్నలగడ్డకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుకుందాం. రాబోయే రోజుల్లో ఆయన మరెన్నో విభిన్నమైన సినిమాలతో ప్రేక్షకులను అలరించాలని కోరుకుందాం.

## బరాబర్ ప్రేమిస్తా’ సినిమా రివ్యూ

రుద్రారం అనే గ్రామంలో కర్మానీ, ధర్మానీ అనే రెండు వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేంత వైరం ఉంటుంది. కులపరమైన ఆధిపత్యం కోసం ఈ రెండు వర్గాలు ఎప్పుడూ గొడవ పడుతూనే ఉంటాయి. ఇలాంటి ఉద్రిక్త పరిస్థితుల్లో కర్మానీ వర్గానికి చెందిన చందు (చంద్రహాస్), ధర్మానీ వర్గానికి చెందిన బుజ్జమ్మ (మేఘన ముఖర్జీ) ప్రేమలో పడతారు. మొదట ఇద్దరి మధ్య చిన్నపాటి గొడవలు జరిగినా.. అవి ప్రేమగా మారతాయి. అయితే తమ ప్రేమకు గ్రామంలోని కుల పిచ్చి, పెద్దల గొడవలు అడ్డంకిగా మారుతాయని భావించిన చందు, బుజ్జమ్మ కేరళ పారిపోతారు. అక్కడ పెళ్లి చేసుకోవాలనుకుంటారు. కానీ సరిగ్గా చందు తాళి కట్టే సమయానికి బుజ్జమ్మ పెళ్లికి నిరాకరిస్తుంది. అసలు బుజ్జమ్మ మనసు ఎందుకు మారింది? వారిద్దరి తండ్రుల మధ్య ఉన్న అసలు గొడవ ఏంటి? చివరికి వీరిద్దరూ ఒక్కటయ్యారా? ఈ కులాల గోడలను వీరి ప్రేమ బద్దలు కొట్టిందా? అనేదే మిగిలిన కథ.కథనం:తెలుగు తెరపై ఇప్పటికే కుల గొడవలు, ఫ్యాక్షన్ రాజకీయాల నేపథ్యంలో ఎన్నో ప్రేమకథలు వచ్చాయి. ‘బరాబర్ ప్రేమిస్తా’ కూడా దాదాపు అదే కోవలోకి వస్తుంది. కథ పరంగా చూస్తే ఇందులో పెద్దగా కొత్తదనం కనిపించదు. పాత కథనే దర్శకుడు సంపత్ రుద్ర తనదైన శైలిలో చెప్పే ప్రయత్నం చేశారు. హీరో హీరోయిన్ల క్యారెక్టరైజేషన్, వారి మధ్య వచ్చే సన్నివేశాలు బాగున్నాయి. ఇంటర్వెల్ బ్యాంగ్‌లో వచ్చే ట్విస్ట్ సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచుతుంది. అయితే సెకండాఫ్ మొదలయ్యాక కథ కాస్త రొటీన్‌గా, నెమ్మదిగా సాగుతున్న ఫీలింగ్ కలుగుతుంది. కానీ ప్రీ-క్లైమాక్స్ నుండి సినిమా ఊపందుకుంటుంది. ముఖ్యంగా చివరి 20 నిమిషాలు సినిమా బాగానే ఉంది. పాత కథే అయినా, మీసాల లక్ష్మణ్ పాత్ర ద్వారా ఇచ్చిన



ట్విస్ట్, ఎమోషనల్ సీన్స్ సినిమాను నిలబెట్టాయి. క్లైమాక్స్ డీల్ చేసిన విధానం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుంది.నటీనటులు:చందు పాత్రలో చంద్రహాస్ తనదైన యాటిట్యూడ్‌తో పర్లేదు. ముఖ్యంగా డ్యాన్సులు, ఫైట్స్ విషయంలో మంచి ఎనర్జీ చూపించాడు. ఎమోషనల్ సీన్స్‌లోనూ పర్వాలేదనిపించాడు. హీరోయిన్ మేఘన ముఖర్జీ అందంతో పాటు అభినయంతోనూ మెప్పించింది. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ బాగా వర్కవుట్ అయ్యింది. ఇక ఈ సినిమాలో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది మీసాల లక్ష్మణ్ గురించి. క్లైమాక్స్‌లో అతని పాత్ర సినిమా గమనాన్నే మార్చేస్తుంది. మధునందన్, మురళీధర్ గౌడ్ తదితరులు తమ పాత్రల పరిధి మేరకు నటించారు.టెక్నికల్ టీం:టెక్నికల్‌గా సినిమా ఓకే. ఆర్ఆర్ ధృవన్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం కథకు తగినట్లుగా ఉన్నాయి. వైఆర్ శేఖర్ సినిమాటోగ్రఫి పల్లెటూరి అందాలను, యాక్షన్ మూమెంట్స్‌ని చక్కగా చూపించింది. ఎడిటింగ్ పర్లేదు. నిర్మాణ విలువలు



## తారక్ గురించి బాలీవుడ్ నటి సంచలన కామెంట్లు

ఒకప్పుడు ఆయనతో కలిసి నటించిన బాలీవుడ్ సీనియర్ నటి.. సుమారు పదమూడేళ్ల తర్వాత ఆ రహస్యాన్ని బయటపెట్టింది. షూటింగ్ సమయంలో దర్శకుడు ఒక సీన్ చేయమని కోరితే, ఆయన మాత్రం ఖచ్చితంగా కుదరదు అని తెగేసి చెప్పారట. ఆయన తీసుకున్న ఆ ఒక్క నిర్ణయం చూసి సెట్స్‌లో ఉన్నవారంతా ఆశ్చర్యపోయారట. మహిళల పట్ల ఆయనకు ఉన్న గౌరవం చూసి ఆ బాలీవుడ్ బ్యూటీ ఇప్పుడు ప్రశంసల వర్షం కురిపిస్తోంది. ఇంతకీ ఆ నటి ఎవరు? ఎన్టీఆర్ సెట్స్‌లో అంత కఠినంగా నిరాకరించిన ఆ సన్నివేశం ఏంటి?ప్రముఖ బాలీవుడ్ నటి పూజా బేడీ తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితమే. గతంలో ‘చిట్టెమ్మ మొగుడు’ (1993), ‘శక్తి’ (2011) వంటి సినిమాల్లో ఆమె నటించింది. చాలా కాలం తర్వాత ఆమె మళ్ళీ తెలుగు తెరపై కనిపిస్తోంది. చంద్రహాస్ హీరోగా నటిస్తున్న ‘బరాబర్ ప్రేమిస్తా’ సినిమాలో ఆమె ఒక కీలక పాత్ర పోషించింది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఏర్పాటు చేసిన ఈవెంట్‌లో పూజా బేడీ మాట్లాడుతూ.. జూనియర్ ఎన్టీఆర్ గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది.ఆడవారితో ఫైట్ చేయలేనన్న తారక్..‘శక్తి’ సినిమా షూటింగ్ సమయం నాటి ఒక సంఘటనను పూజా బేడీ గుర్తు చేసుకుంది. “శక్తి సినిమాలో నేను సోనూసూద్‌కు భార్యగా నటించాను. అందులో నాది నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్ర. కథ ప్రకారం ఒక సీన్‌లో హీరో ఎన్టీఆర్ నాతో ఫైట్ చేయాల్సి ఉంటుంది. కానీ ఆ సీన్ చేయడానికి జూనియర్ ఎన్టీఆర్ ఏమాత్రం ఒప్పుకోలేదు. ఆడవారితో నేను ఫైట్ చేయలేనని ఆయన నిరాకరించారు. సినిమా కోసమైనా ఒక మహిళపై చేయి ఎత్తడం తనకు ఇష్టం లేదని ఆయన చెప్పడం నాపై గౌరవాన్ని మరింత పెంచింది” అని పూజా బేడీ వివరించింది. ఇప్పటి సినీ ప్రపంచంలో ఇలాంటి విలువలు పాటించే వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారని ఆమె ప్రశంసించింది.సాధారణంగా సినిమాల్లో హీరోయిన్లతో లేదా నెగెటివ్ పాత్రలు చేసే మహిళలతో హీరోలు ఫైట్ చేయడం సహజమే. కానీ ఎన్టీఆర్ మాత్రం మొదటి నుంచీ మహిళలకు ఇచ్చే గౌరవం విషయంలో ఎక్కడా తగ్గరు. తన సినిమాల్లో మహిళా పాత్రలను కించపరిచేలా ఉండకూడదని ఆయన కోరుకుంటారు. పూజా బేడీ చెప్పిన ఈ మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నెటిజన్లు కూడా “తారక్ అంటే కేవలం నటుడు మాత్రమే కాదు.. ఒక గొప్ప సంస్కారం ఉన్న వ్యక్తి” అంటూ కామెంట్లు పెడుతున్నారు.జూనియర్ ఎన్టీఆర్ సినిమాల విషయానికి వస్తే.. ఆయన చివరగా ‘వార్ 2’లో కనిపించిన సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఆ పాన్ ఇండియా మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేకపోయింది. ప్రస్తుతం తారక్ తన పూర్తి దృష్టిని ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వస్తున్న ‘డ్రాగన్’ సినిమాపై పెట్టారు. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.దీంతో పాటు కొరటాల శివ దర్శకత్వంలో ‘దేవర 2’ కూడా లైన్లో ఉంది. ఈ సినిమాలతో తారక్ మళ్ళీ బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటాలని చూస్తున్నారు. పూజా బేడీ వెల్లడించిన ఈ విషయం తారక్ అభిమానులకు ఒక గొప్ప కానుక అని చెప్పాలి. స్టార్ హోదాలో ఉండి కూడా విలువలకు ప్రాధాన్యత ఇచ్చే తారక్ వంటి



## ఒకప్పుడు యాంకర్ ఇప్పుడు హీరోయిన్ ఈ ముద్దుగుమ్మ ఎవరో గుర్తుపట్టారా

తెలుగుతోపాటు తమిళం భాషలలో వరుస సినిమాలతో అలరిస్తుంది ఈ అందాల భామ. ఒకప్పుడు న్యూస్ రీడర్.. అలాగే సీరియల్స్ ఆర్టిస్టుగా రాణించింది. కెరీర్ తొలినాళ్లల్లోనే బుల్లితెరపై పాపులర్ అయిన ఈ అమ్మడు.. ఇప్పుడు సహజ నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది. అందం, అద్భుతమైన నటనతో సినీరంగంలో తనదైన ముద్ర వేసిన ఈ ముద్దుగుమ్మ తెలుగుతోపాటు తమిళం భాషలలో వరుస సినిమాలతో అలరిస్తుంది ఈ అందాల భామ. ఒకప్పుడు న్యూస్ రీడర్.. అలాగే సీరియల్స్ ఆర్టిస్టుగా రాణించింది. కెరీర్ తొలినాళ్లల్లోనే బుల్లితెరపై పాపులర్ అయిన ఈ అమ్మడు.. ఇప్పుడు సహజ నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది. తెలుగుతోపాటు తమిళం భాషలలో వరుస సినిమాలతో అలరిస్తుంది ఈ అందాల భామ. ఒకప్పుడు న్యూస్ రీడర్.. అలాగే సీరియల్స్ ఆర్టిస్టుగా రాణించింది. కెరీర్ తొలినాళ్లల్లోనే బుల్లితెరపై పాపులర్ అయిన ఈ అమ్మడు.. ఇప్పుడు సహజ నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది.అందం, అద్భుతమైన నటనతో సినీరంగంలో తనదైన ముద్ర వేసిన ఈ ముద్దుగుమ్మ ఎవరో గుర్తుపట్టారా.. ? అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోలతో అవకాశాలు అందుకున్న ఈ అమ్మడు.. ఇప్పుడు సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? ఆమె మరెవరో కాదు..అందం, అద్భుతమైన నటనతో సినీరంగంలో తనదైన ముద్ర వేసిన ఈ ముద్దుగుమ్మ ఎవరో గుర్తుపట్టారా.. ? అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోలతో అవకాశాలు అందుకున్న ఈ అమ్మడు.. ఇప్పుడు సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? ఆమె మరెవరో కాదు..హీరోయిన్ ప్రియా భవానీ శంకర్. తమిళంలో ఒకప్పుడు ఆమె న్యూస్ రీడర్. అలాగే కళ్యాణం ముధల్ కాదల్ వరై సీరియల్ ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత 2017లో మియాదమన్ అనే సినిమాతో కోలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ ఎంట్రీ ఇచ్చింది. తొలి చిత్రంతోనే నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది.హీరోయిన్ ప్రియా భవానీ శంకర్. తమిళంలో ఒకప్పుడు ఆమె న్యూస్ రీడర్. అలాగే కళ్యాణం ముధల్ కాదల్ వరై సీరియల్ ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత 2017లో మియాదమన్ అనే సినిమాతో కోలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ ఎంట్రీ ఇచ్చింది. తొలి చిత్రంతోనే నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది.ఆ తర్వాత యంగ్ హీరో సంతోష్ శోభన్ నటించిన కళ్యాణం కమనీయం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమా తర్వాత తెలుగులో గోపిచంద్ సరసన భీమా చిత్రంలో నటించింది. ఇవే కాకుండా కమల్ హాసన్ నటించిన ఇండియన్ 2 చిత్రంలోనూ కీలకపాత్ర పోషించింది. వెంకటేశ్ నటించిన సైంధవ్ సినిమాతోనూ అలరించింది. సినిమాలే కాకుండా అటు వెబ్ సిరీస్ ద్వారా డిజిటల్ రంగంలోనూ రాణించింది.ఆ తర్వాత యంగ్ హీరో సంతోష్ శోభన్ నటించిన కళ్యాణం కమనీయం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమా తర్వాత తెలుగులో గోపిచంద్ సరసన భీమా చిత్రంలో నటించింది. ఇవే కాకుండా కమల్ హాసన్ నటించిన ఇండియన్ 2 చిత్రంలోనూ కీలకపాత్ర పోషించింది. వెంకటేశ్ నటించిన సైంధవ్ సినిమాతోనూ అలరించింది. సినిమాలే కాకుండా అటు వెబ్ సిరీస్ ద్వారా డిజిటల్ రంగంలోనూ రాణించింది.అక్కినేని నాగచైతన్య నటించిన దూత వెబ్ సిరీస్ ద్వారా ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చింది. ప్రియా భవానీ శంకర్ ప్రస్తుతం సరైన బ్రైక్ కోసం వెయిట్ చేస్తుంది. అలాగే ఇటు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటున్న ఈ ముద్దుగుమ్మ నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది.అక్కినేని నాగచైతన్య నటించిన దూత వెబ్ సిరీస్ ద్వారా ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చింది. ప్రియా భవానీ శంకర్ ప్రస్తుతం సరైన బ్రైక్ కోసం వెయిట్ చేస్తుంది. అలాగే ఇటు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటున్న ఈ ముద్దుగుమ్మ నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794